


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 16 మే 2025 13 పేజీలు


# లోన్ కడుతారా..
# పరువు తియ్యమంటారా..






సూర్య కోరుట్ల ప్రతినిధి

యెంకి పెళ్లి సుబ్బి సావుకొచ్చిందన్నట్టు, అవసరం ఉండి థర్డ్ పార్టీ ఆప్‌లో లోన్ తీసుకున్నవాళ్లు ఒక్కరైతే కాంటాక్ట్ లిస్టులో ఉన్న వాళ్లను టార్గెట్ చేస్తున్నారు. సదురు కంపెనీ వాళ్లు, తమ వద్ద మీ గ్రామానికి చెందిన పలానా వ్యక్తి లోను తీసుకున్నాడు కట్టడం లేదు, కట్టకపోతే మీరు కడుతారని మీ నంబర్ ఇచ్చారని ఫోన్లు రావడంతో ఏం తెలియని అమాయకులు లబోదిబోమంటున్నారు. 2లో

- థర్డ్ పార్టీ యాప్ లోన్ తీసుకున్నది ఒక్కరు, ఫోన్లతో వేధిస్తున్నది మరొక్కరిని
- కోరుట్ల నియోజకవర్గంలో పెరిగిన ఆప్ లోన్ల ఫోన్ కాల్స్...
- లోన్ తీసుకున్న వ్యక్తి వద్దనుండి వ్యక్తిగత డాటతో ఇతరులకు ఫోన్...అసభ్యకరంగా వేధింపులు

### నాగేపల్లిపై సింగరేణి
# డేంజర్ 'బ్లాస్టింగ్'

- భూకంపం అనుకున్నారు కానీ బ్లాస్టింగ్ అని తేలింది
- పలువురు గ్రామస్తులకు గాయాలు
- అధికారులపై ఆగ్రహంతో దాడి చేసిన గ్రామస్తులు
- భారీ రాస్తారోకో



సూర్య, సెంటినరీ కాలనీ

ఆర్జీ-3 డివిజన్ నాగేపల్లి గ్రామంలో గురువారం మిట్ట మధ్యాహ్నం ఒకేసారి భూకంపం వచ్చిన మాదిరిగా జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఓసీపీ-2 ఓబీ కుప్పలను అనుకొని నాగేపల్లి గ్రామం ఉంది. కాగా ప్రతి సంవత్సరం ఓసీపీ-2 ఓబీ కుప్పల నుండి మట్టి జారడం, దీనికి తోడు బొక్కల వాగులోకి నీరు మరలించడానికి (మిగతా 2లో)





# వ్యవసాయాధికారులు వచ్చేదెప్పుడో..?

### - రైతువేదిక తాళం తీసేదెప్పుడూ..

సూర్య ఎలిగేడు

వ్యవసాయాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందు బాటులో ఉంటూ రైతుల సమస్యల పరిష్కారం కోసం పలు సూచనలు, సలహాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. మండల వ్యవసాయ అధికారి తోపాటు ముగ్గురు ఏఈవోలు మండలంలో పనిచేస్తున్నారు. ఈ అధికారులు సమయపాలన (మిగతా 2లో)




### ప్రభుత్వ ఆసుపత్రులలో
# ప్రసవాల సంఖ్య పెంచాలి

సూర్య- సుల్తానాబాద్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

2లో..



# లోన్ కడుతారా... పరువు తియ్యమంటారా

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

**లోన్ తీసుకొని కట్టడం లేదా..**

కోరుట్ల మండలం ఓ గ్రామంలో ఓ యువకుడు ఓ ఆప్‌లో ఇరువైవేల లోన్ తీసుకున్నాడు,ప్రతినెల చెల్లిస్తానని సదురు కంపెనీ ఇచ్చిన షరతులకు ఒప్పుకొని వాళ్లు పంపిన లింకులకు అంగీకారం తెలిపాడు. ఇరువైవేలు తీసుకున్న యువకుడు మూడునెలలపాటు నెలకు నాలుగువేల చొప్పున చెల్లించాడు.ఆ తర్వాత పనులు లేకపోవటంతో డబ్బులు చెల్లించలేదు దీంతో సదురు కంపెనీ యువకుడిని డబ్బులు చెల్లించాలని వేదించారు,ఓ పక్క పనిలేకా మరో పక్క డబ్బులు లేకా లోన్ డబ్బులు రెండు నెలలు కట్టలేదు.దీంతో రెచ్చిపోయిన సదురు లోన్ కంపెనీ ఆ యువకుడి ఫోన్ లో ఉన్న కాంటాక్ట్ ను తస్కరించి వాళ్లకు ఫోన్ చెయ్యడం మొదలు పెట్టింది...

**సంబంధం లేని వ్యక్తులకు ఫోన్లు...కుటుంబంలో గొడవలు**

లోన్ తీసుకున్న వ్యక్తుల వ్యక్తిగత డేటాను తీసుకున్న లోన్ కంపెనీ ఆ వ్యక్తి ఫోన్ లో సేవ్ చేసుకున్న పేర్ల ఆదారంగా ఫోన్లు చెయ్యడం మొదలు పెడుతున్నారు. ఉదాహరణకు ఫోన్‌లో బాబాయ్ అని సేవ్ చేసుకుంటే ఆ వ్యక్తికి ఫోన్ చేసి ఫలాన వ్యక్తికి మీరు బాబాయ్ అవుతారట కదా,అతను లోన్ తీసుకొని కట్టడం లేదు ,మీ నంబర్‌ను మధ్యవర్తిగా ఇచ్చాడు. ఆ డబ్బులు మీరే కట్టాలని దాబాయిస్తున్నారు. కొందరు బయపడి కట్టినవాళ్లు ఉన్నారు. మరికొందరు ఏం అర్థం కాకా అయోమయానికి గురవుతున్నారు.

**లోన్ ఆప్ పెట్టిన సిచ్చు....**

గత వారం రోజుల క్రితం కోరుట్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి గతంలో లోన్ తీసుకొని కట్టడం లేదు,ఆ కంపెనీ వాళ్లు అదే గ్రామానికి చెందిన అతని మిత్రుడి నంబర్ కు కాల్ చేసి మీ అబ్బాయి ఫలానా వ్యక్తికి జమానత్(డబ్బులు ఇవ్వకుంటే నేను ఇస్తా) ఉన్నాడు,అతను నలుబైవేలు ఇచ్చేది ఉంది,మీరు ఇస్తారా లేకా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యమంటారా,మీ గ్రామ సర్పంచ్‌కు చెప్పమంటరా అని బెదిరించారు, భయపడ పోయిన ఆ వ్యక్తి తన కొడుకును చితకబాదాడు, దీంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి, అసలు వ్యక్తి వద్దకు వెళ్లి నిలదీస్తే మీ నంబర్ నేను ఇవ్వలేదు,మీకు నాకు ఎలాంటి సంబంధం లేదు అనటం కోసం మెరుపు.

**ఫోన్ లో ఉన్న నంబర్లే టార్గెట్..**

లోను తీసుకునే ఆత్రుతతో సదరు కంపెనీ పంపించిన లింకును ఓపెన్ చేసి ప్రతి నిబంధన చదవకుండా అన్నిటిని ఓకే చేయడం వల్ల ఫోన్లో ఉన్న కాంటాక్ట్ డేటా తో పాటు వివిధ రకాల ఫోటోలు కూడా వారి చేతికి చిక్కుతాయి లోన్ అమౌంట్ కట్టనప్పుడు ఫోటోలను మార్ఫింగ్ చేసి కాంటాక్ట్ లో ఉన్న ఇతరులకు అసభ్యకరమైన ఫోటోలు పంపించి బెదిరిస్తారు, వీటిని చూసి కొందరు తట్టుకోలేక మనస్థాపానికి గురి చెందడం పరువు పోతుందని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టడం జరుగుతుంది. డబ్బులు తీసుకున్న నెల నుండి ఆ డబ్బులు పూర్తిస్థాయిలో అప్పచెప్పేంతవరకు సదురు కంపెనీ చేతిలో లోన్ తీసుకున్న వ్యక్తి ఉన్నట్లుగానే భావించాలి, ముందుగా వడ్డీ రేట్లు తక్కువగా చెప్పి ఆ తర్వాత రోజుకో రేటు పెంచి మోసాలకు పాల్పడుతున్నారు, వెయ్యి రూపాయలు లోన్ తీసుకుంటే నెలలోపు చెల్లిస్తే 1100 నుండి 1300 చెల్లించాలి, ఒకవేళ సమయానుసారం చెల్లించకపోతే రోజురోజుకు వడ్డీ వేసి నడ్డి విరుస్తున్నారు, గ్రామం పట్టణం ఇలా తేడా లేకుండా సదరు వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత డాటా ను ఉపయోగించుకుని పరువు తీస్తున్నారు దీంతో చాలామంది బయటకు చెప్పుకోలేక లోపల మదనపడుతూ మనస్థాపానికి లోనవుతున్నారు. అవసరం ఎంతైనా ఉన్నా మిత్రులతో కానీ కుటుంబ సభ్యులతో గాని సంప్రదించి నేరుగా డబ్బులు తీసుకోవాలి కానీ ఇలా లోన్ ఆప్ ద్వారా డబ్బులు తీసుకుంటే రానున్న రోజుల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఓ పక్క సైబర్ అధికారులు పోలీసులు చెప్పినప్పటికీ కొంతమంది వాటిపైనే ఆధారపడుతున్నారు, సమస్య ఎక్కువగా అయినప్పుడు మళ్ళీ పోలీసులను ఆశ్రయిస్తున్నారు, ఒకరు లోను తీసుకుంటే అతనికి సంబంధించిన ప్రతి ఒక్కరిని బాధితులను చేస్తూ వేధించడం దాంతో పాటు వారి పరువు తీస్తున్నారు. ఇకనైనా ఆప్స్లో ఎలాంటి లోన్ లు తీసుకోవద్దని ప్రజలు యువకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**సూర్య- సుల్తానాబాద్**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని అన్నారు. జనరల్ వవార్డు,ఓపి, మాతా శిశు వార్డు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో



ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని, లబ్దిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణం లోని డంపింగ్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు , సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియాజ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యువవికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- మే 20 లోపు లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు సమర్పించాలి**

**- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్దిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురు వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికా రులతో రివ్యూ నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని , 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరిం



చామని అన్నారు. బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్క్రూటినీ పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్‌రావుపేట మండ లంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎం.పి.డి.ఓ.లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లి పై సింగరేణి డేంజర్ 'బ్లాస్టింగ్'

(మొదటి పేజీ తరువాయి)

ఓబీ చుట్టూ భారీ కందకం తవ్వుతూ ఉంటారు. ఈ క్రమంలో ఈసారి కందకం తవ్వుతున్న క్రమంలో మధ్యలో భారీ బండ రావడం జరిగింది. దీనిని తొలగించడానికి అధికారులు బ్లాస్టింగ్ మెటీరియల్ ద్వారా ఈ బండను పగలగొట్టాలని నిర్ణయించారు. దీంతో ఈ ప్రాంతంలో బ్లాస్టింగ్ చేశారు. కాగా అనుకోని రీతిలో ఈ బ్లాస్టింగ్ భారీగా పేలడంతో చుట్టుపక్కల గృహాలలో ఉండే గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. భూకంపం వచ్చిందనుకొని పరుగులు తీశారు. అప్పటికే భారీ బండరాళ్లు ఎగిసిపడి వీరి ఇళ్ళ మీద పడ్డాయి. సుమారు 14 గృహాలు ధ్వంసం అయ్యాయి. బయట ఉన్న ప్రజల మీద రాళ్ళ పడగా పలువురికి గాయాలయ్యాయి. ఈ బ్లాస్టింగ్ శబ్దం అర్థం కాక బయటికి వచ్చిన ప్రజలకు అక్కడే కాలువ మీద ఉన్న అధికారులు కానవచ్చారు. దీంతో ప్రజలు తిరుగుబాటు చేశారు. అధికారులను వెంబడించి దాడి చేశారు. తమ ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. బ్లాస్టింగ్ ఇంచార్జ్ జయకర్, ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ రాజశేఖర్, మరో అధికారి కన్న కిషన్, నాగేశ్వరరావు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శబరుద్దీన్, సెక్యూరిటీ గార్డ్ సూదులు ఐలయ్య తో పాటు పలువురు సిబ్బంది పై గ్రామస్తులు తిరగబడి దాడి చేయడంతో వారు పలాయనం చిత్తగించారు. తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అక్రమంగా తమకు తెలియకుండా బ్లాస్టింగ్లు చేశారని నిరసిస్తూ పెద్దపల్లి- మంథని ప్రధాన రహదారిపై గ్రామస్తులు భారీ రాస్తారోకో చేశారు.

## వ్యవసాయాధికారులు వచ్చేదెప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి)

పాటించక ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. వివిధ సమస్యలపై అధికారులు కలిసేందుకు వచ్చి రైతు వేదిక ముందు పడిగాపులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రోజు మధ్యాహ్నంసమయమైనప్పటికీ రైతు వేదిక తాళం తీయడం లేదు. ఇదేమిటని అడిగితే ఇతర పనుల మీద వెళ్ళామని సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఇతర పనుల మీద వెళ్తే ఏ ఒక్కరైనా తాళం తీయకుండా ఎలా ఉంటారని రైతులు ప్రశ్నిస్తున్నారు. గుర్తింపు కార్డుల కోసం గత నాలుగు రోజులుగా తిరుగుతున్నామని రైతులు వాపోయారు.ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి ఉమాపతిని వివరణ కోరగా గురువారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశం పాల్గొన్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి రబ్బీ జట్టు ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గురువారం 8వ జిల్లా స్థాయి అండర్ - 18 బాలబాలికల రబ్బీ జట్టు ఎంపిక జరిగింది. జిల్లాలోని 16 మండలాల నుంచి 120 మంది రబ్బీ క్రీడాకారులు ఎంపిక కోసం హాజరయ్యారని, వారి నుండి బాల, బాలికల జిల్లా జట్టు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పిడి చిరుత శ్రీనివాస్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్స్ సొల్లు సారయ్య, కొన్ని రాజిరెడ్డి, కే. పాపిరెడ్డి, చిరంజీవి చారి, రబ్బీ అసోసియేషన్ అధ్యక్షులు రంగు నిరంజన్ చారి, సత్య నారాయణ, సిహెచ్. కవిత, క్రీడాకారులు పాల్గొన్నారు.



## జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**సూర్య, జమ్మికుంట**

కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ బిజెపి ఎంపీ ఎంపీ ఈటెల రాజేందర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలని హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు అనంతరం జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి, ఈటల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ , జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజు , రమా రెడ్డి , సట్ల సునీల్ గౌడ్,గండికోట సమ్మయ్య, ముకుంద సుధాకర్,అహ్మద్ పాషా,అప్పం మధు,పరశురాం గౌడ్, విజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మల్లికార్జున్,రాకేష్ గౌడ్,పసునూటి శివ,చిలుక హరీకుమార్, వీణవంక శివ, వెంకటేష్, రవీందర్,రాములు గారు,గంగ భవాని, సమ్మయ్య, రాజు,సమిరెడ్డి,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత అందరి బాధ్యత

## - డీఆర్డీఓ శేషాద్రి - ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పడానికి రేయింబవళ్ళు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్డీఓ శేషాద్రి పేర్కొన్నారు. యూనిసెఫ్-స్వచభారత్ సమన్వయంతో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం అనే అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, డీఆర్డీఓ శేషాద్రి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు.



పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు. పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు. ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సామూహిక ఇంకుడు గుంతలు, పైప్ కంపోస్ట్ పద్ధతులు, విజయగాథల పై సిరిసిల్ల స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సురేష్ తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్బీఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కోనుగోళ్లు వేగవంతం చేసి రైతన్నలను ఆదుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య బోయినపల్లి**

రాష్ట్రంలో అకాల వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్న రైతులు తమ పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతలపై లేదని సుంకె రవిశంకర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం బోయినిపల్లి ఫాక్స్ సెంటర్ పరిధిలోని తడగొండ వద్ద కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షానికి తడిసి పోగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ధాన్యం కేంద్రాలను సుంకె రవిశంకర్ పరిశీలించారు. ఐకేపీ సెంటర్‌కు 15 రోజుల కింద వడ్లు తీసుకువచ్చినా కాంటా వేయలేదని, హమాలీలు కొరత ఉందని, ఆరబోసిన వడ్లు చాలా వరకు వానకు కొట్టుకపోయినయని, టార్పాలిన్లు కూడా ఇవ్వలేదని, సమయానికి వడ్లు కొంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, ఇప్పటికే 42 కిలోలకు 39 కిలోల చొప్పున లెక్క కడుతున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి, రైతులు సుంకె రవిశంకర్‌తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అనంతరం సుంకె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా ధాన్యం కొనడం లేదని, రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని, ధాన్యం కుప్పలపైనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమయిందని, ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి, ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని చెప్పారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌తో మాట్లాడుతూపంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు, మాజీ సర్పంచ్ చిందం రమేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మండలం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి, లింగయ్య, కనకయ్య, రాజు, బత్తిని కమల్ గౌడ్, రాజేష్ తదితరులు ఉన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## - లింగన్నపేట రైతు వేదికలో పలు అంశాలపై రైతులకు అవగాహన

**సూర్య గంభీరావుపేట**



రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్సిటీ, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గురువారం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ సతీష్‌లు రైతులు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అదునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు, యూరియా వాడండి సాగు ఖర్చు తగ్గించుకోండి, అవసరం మేర రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆధార్ చేయండి భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వీటితోపాటు వారిలో వివిధ రకాల నూతన వంగడాలు కూరగాయల సాగు పంటల్లో చీడపీడల నివారణ చర్యల గురించి వివరించారు. రైతులు తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి సలావుద్దీన్, మండల ఉద్యానవన అధికారి లోకేష్, ఫ్యాక్స్ చైర్మన్ సురేందర్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అజం అల్లే రాజారాం వ్యవసాయ విస్తరణ అధికారులు, విద్యార్థులు కులదీప్ మేఘన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బుధవారం వడ్లకుప్పను ఢీకొని జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శేఖర్ బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఖలీల్, శేఖర్‌లు లింగన్నపేట నుండి మల్లారెడ్డిపేటకు వస్తుండగా మార్గమధ్యలో రోడ్డుపై పోసిన వడ్ల కుప్పను ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనంలో సిరిసిల్ల ఆసు పత్రికి తరలిస్తుండగా ఖలీల్ మృతి చెందాడు. శేఖర్ కూడా చికిత్స పొందు తూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమా దంలో మృతి చెందడంతో మల్లారెడ్డిపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# సీసీ రోడ్డు వేశారు.. డ్రైనేజీ కాలువలు మరిచారు

- డ్రైనేజి లేక కాలనీవాసుల ఇబ్బందులు
- దోమలు, ఈగలు, పందులకు ఆవాసాలుగా మారుతున్నా సిసి రోడ్లు

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేశారు. కానీ, డ్రైనేజీ కాలువలు నిర్మించడలేదు. డ్రైయినేజీలు సరిగా లేకపోవడంతో కాలనీ వాసులు మురుగు నీరుని సీసీరోడ్లుపైనే వదులుతున్నారు. సిసి రోడ్లపై నీరు వచ్చి చేరడంతో దోమలు, ఈగలు, పందులకు ఆవాసాలుగా మారు తున్నాయి. వీటి వలన ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# అనుమతి లేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అనుమతి లేని పాఠశాలలు మీద చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆద్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. రవి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతి లేని పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున వాటిపై జిల్లా విద్యాధికారి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పాఠశాల యాజమాన్యాలు అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే రాష్ట ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ జగన్, అనిల్, షైక్ అఫ్రోజ్ పాల్గొన్నారు.

# ఘనంగా దుర్వేషావలి ఉర్సు ఉత్సవాలు

- తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు

**సూర్య ఎల్లారెడ్డిపేట**



సింగారం గ్రామంలోని దుర్వేషావలి దర్గా రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతిపెద్ద దర్గాగా పేరుగాంచింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం సాయంత్రం వేళ సందల్ షరీఫ్ (గంధ లేపనం) ఉత్సవం కన్నుల పండగా జరిగింది. ఎల్లారెడ్డిపేట లోని ఉర్సు నిర్వాహకులు షేక్ అజీజ్ ఇంటి నుంచి సందల్ షరీఫ్ (గంధ లేపనం) ఉత్సవం ప్రారంభం కావడంతో మేళ తాళాల మధ్య గుర్రాలతో విన్యాసం, భక్తుల నృత్యలతో సందల్‌ను సింగారం దుర్వేషావలి దర్గా వరకు ఊరేగింపు చేశారు. కుల మతాలకు అతీతంగా తాండోపతండాలుగా భక్తులు తరలివచ్చి దుర్వేషావలి దర్గాను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కళా బృందాల కవ్వాలి, దైవభక్తి గీతాల కార్యక్రమం నిర్వహించారు. ఉర్సు నిర్వాహకులు షేక్ అజీజ్ భక్తులకు భోజన సదుపాయం, మంచినీటి సదుపాయం కల్పించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ గులాం, షేక్ రియాజ్, యాసిన్, ముస్లిం మండల కమిటీ సభ్యులు, మత గురువులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 16 మే 2025




# నో... సెట్ బ్యాక్... అడ్డగోలుగా నిర్మాణాలు...

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య మెట్‌పల్లి**

పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్నది. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు సైతం వెలుస్తున్నాయి. పట్టణంలోని నాలాలు, రోడ్లను ఆక్రమించి ఇండ్లను నిర్మించారు. మా ఇల్లు.. మా ఇష్టం అన్న చందంగా వ్యవహారం తయారైంది. సెట్ బ్యాక్ లేని నిర్మాణాల వలన వర్షాకాలంలో వరదలు వచ్చిన సమయంలో వర్షపునీరు వెళ్లలేక ఇండ్లను ముంచెత్తుతున్నది. వర్షాకాలంలో పలు కాలనీలు వరద ప్రాంతాలుగా మారాయి. మున్సిపల్ అధికారులు భవిష్యత్ లో నాలాలు, డ్రైనేజీలు కబ్జా కాకుండా సెట్ బ్యాక్‌పై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

**- సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు..**

మెట్‌పల్లి మున్సిపాలిటీలో పెద్దఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో ఇంటి అనుమతికి ఇబ్బందులు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీఎస్ బీపాస్ ద్వారా



అనుమతికి అవకాశం కల్పించింది. దాని ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అధికారులు వెళ్లి తనిఖీ చేసిన తర్వాత అనుమతి ఇవ్వాలి. కానీ, కొంత మంది ఇంటి యజమానులు ప్రత్యేక బృందం వచ్చిన సమయంలో సెట్ బ్యాక్ చూపించి ఆ తర్వాత మళ్లీ సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై పిర్యాదులు వెళ్లిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదని ప్రజలు అంటున్నారు.

**- విలీన కాలనీలో అధికం..**

పట్టణ మున్సిపల్ లో పలు గ్రామాలు విలీనం కాగా ఏర్పడిన కాలనీలలో సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయి. పట్టణంలోని టీచర్స్ కాలనీలో 30 ఫీట్ల రోడ్ కు సెట్ బ్యాక్ వదలి నిర్మాణం చేయాల్సి ఉన్నా రోడ్లను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. టీచర్స్ కాలనీలో ఓ వ్యక్తి నిర్మించిన భవనం సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుపై ఉండడంతో కాలని వాసులు అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తన బంధువు అయిన ఆ ఇంటి యజమానికి అండగా నిలచి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేయించాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ భవనం ఓ పాఠశాలకు వెళ్ళే దారిలో ఉండడంతో వాహనదారులకు కాలని వాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలని వాసులు అంటున్నారు. ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపడితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు స్పందించి సెట్ బ్యాక్ లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా అభయ ఆంజనేయ స్వామి కోవెల వార్షికోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని కల్లూరు గ్రామంలో ఈరోజు నుండి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పదవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయపూర్వం ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, పుణ్యావచనం హోమంతో పాటు ఆలయంలో నెలకొన్నటువంటి అభయాంజనేయ స్వామి కి అర్చనలు అభిషేకాలు తీర్థప్రసాదములు ప్రధాన అర్చకులు నారంభట్ల భరద్వాజ పంతులు నిర్వహించారు అనంతరం మహా అన్నదానం నిర్వహించారు, వర్షం ఉత్సవానికి గ్రామానికి చెందిన గంద్ర



కేశవరావు దంపతులు దాతలుగా నిర్వహించి వారి అభ్యున్నత్యాన్ని చాటుకున్నారు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామ హస్తవ్యులు డాక్టర్ రఘు, సురభి నవీన్, రుద్ర శ్రీనివాస్, యాదగిరి బాబు, గ్రామ పురాప్రముఖులు,అన్ని సంఘాల కుల పెద్దలు,యువకులు, కోటగిరి రామ్, కే శేఖర్ మల్లయ్య కిషన్, మాజీ ఉపసర్పంచ్ రాకేష్, కోటగిరి భూమయ్య, కిషన్, సల్ల మధు, శ్రీజ, శైలజ, జగన్, తదితరులు పాల్గొన్నారు అని గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య తెలియజేశారు. పూజ అనంతరం గంద్ర కేశవరావు రజిత, రాణిలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువతో సత్కరించారు.

## వేతనాలు, పెన్షన్లు రాక గ్రంథాలయ సిబ్బంది ఇబ్బందులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



చాలీ చాలని వేతనాలతో, పెన్షన్ డబ్బులతో కాలం వెళ్లదీస్తున్న గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు వేతనాలు,పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు గత 2 నెలల నుంచి రాక కుటుంబ పోషణ భారంగా మారిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం జిల్లా కేంద్రం లోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల,పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల సక్రమంగా వేతనాలు రాక పోవడంతో గ్రంథాలయ సంస్థల ఉద్యోగులు,పెన్షనర్లు నిత్యావసర సరుకుల కోసం,వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు.మీ వేతనాలు,పెన్షన్లు వస్తాయని నమ్మకం మాకు లేదని అప్పులు, అరువు దొరక్క పస్తులు ఉండాల్సిన దయనీయ పరిస్థితిలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పెన్షనర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు రెండు మాసాల వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్‌తో రాష్ట్ర ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కకు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌లకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం హరి ఆశోక్ కుమార్ పంపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, నాయకులు నీలగిరి జగదీశ్వర్ రావు, కే.మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు సన్మానం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు పదిలో మండలంలో ప్రథమ స్థానం మార్కులు పొందిన విద్యార్థులకు గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు.గ్రామానికి చెందిన ఉడుగుల రాజేందర్ ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచిన తీగేల మౌనిక, పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన నక్క రోషేందర్, తునికి సన్ని కుమార్, పిట్టల చరణ్ లను సన్మానించి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికీ మరింత మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు జెల్ల వేణు గోపాల్,ఎన్ ఎస్ యుఐ వేములవాడ నియోజక వర్గ వర్కింగ్



ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎం డి రఫీ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తక్కురి రాజారెడ్డి, తీగల నరేష్, జవిడి రవి, భోదాసు రాజు, సుద్దాల లక్ష్మణ్, తునికి స్వామి, రాధారపు సత్తయ్య, గుండేటి భూమయ్య, సుద్దాల రవి, అంబటి జలంధర్, మారంపల్లి గంగారాం, చెన్న వేణి మహేష్, తోట అశోక్, దోప్పల గంగరాజం, ఊడుగుల ఓంకార్, ఆకుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో సరస్వతి నది పుష్కరాల సందర్భంగా ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో సరస్వతి నది పుష్కరాల సందర్భంగా గురువారం సరస్వతి అమ్మవారికి పంచామృత భిషేకాలు, అష్టోత్తర నామాల పూజ, అమ్మవారికి సామూహిక హారతిని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద బ్రాహ్మణోత్తం వచ్చి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఆలయ చైర్మన్ నలమాస గంగాధర్ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని నేటి నుండి 12 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలను అభిషేకాలను నిర్వహిస్తున్నామని భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ

**సూర్య మల్లాపూర్**



మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించగా మండలానికి చెందిన అఖిలభారత యాదవ మహాసభ మండల సభ్యులు ఆ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని అదేవిధంగా ప్రభుత్వపరంగా ఏదైనా అవసర నిమిత్తం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్, కార్యవర్గ సభ్యులు బందారి వెంకటేష్, మండల అధ్యక్షుడు సంగ గంగారాజం, జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి మహేష్, మామిడి తిరుపతి,రాజలింగం,మాదం రాజేందర్,రాజు,గణేష్, అంజయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష కాలంలో ఇబ్బందులు ఉండకూడదు

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి**



వర్ష కాలంలో మురుగు కాలు వలు చెత్తతో నిండిపోయి ఇబ్బందులు ఏర్పడకుండా కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన వెంపేట రోడ్‌లోని పెద్ద మురుగు కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను మురుగు కాలువలో వేయకూడదని కమిషనర్ సూచించారు. ఆయన వెంట ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్ రెడ్డి, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ ఉన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 17న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని సత్తమ్మ తెలిపారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# రైతులు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య ఎలిగేడు**

పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటిసులు జారీ చేసి భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, తాహాసిల్దార్ యాకన్న, డిప్యూటీ తాసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ & ఆర్ సైట్ వరదనీరుతో బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

**- బ్రిడ్జిని,డ్రైన్ ను నిర్మించండి - మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్అండ్ఆర్ సైట్ వరదనీరుతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం/పంటలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ కు గురువారం రత్నాపూర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు వినతి పత్రం అందించారు. ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సింగరేణి సంస్థ లద్నాపూర్ భూనిర్వాసితుల కొరకు ఆర్అండ్ఆర్ సైట్ ఏర్పాటు చేశారు. పాత ఆర్ అండ్ ఆర్ సైట్లో 660 ప్లాట్లు, కొత్త ఆర్ అండ్ ఆర్ సైట్లో 600 ప్లాట్లు(ఇండ్ల స్థలాలు) ఇచ్చారని ఆమె తెలిపారు.. ఈ గృహాలకు సంబంధించిన వృథా నీటితో పాటు, రామగిరి ఖిల్లా నుండి



వచ్చే వరదనీరు, సెంటినరీ కాలనీ సి-2, రాంనగర్ ప్రాంతంలోని గృహాల/క్వార్టర్ల నీరు రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతం లోకి చేరుతుంది. దీని కోసం సింగరేణి రూ.88 లక్షలతో సుమారు 0.22 గుంటల భూసేకరణ చేసి 650 మీటర్ల పొడుగు 12 మీటర్ల వెడల్పుతో మట్టి కాలువ తవ్వుతుంది. ఈ కాలువ ప్రభుత్వ పాఠశాల వరకు నిర్మిస్తున్నారు. ఈ నీరంతా ఒకేసారి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల - ఎంఈవో కార్యాలయం మధ్య నుండి రత్నాపూర్ రహదారి పాత(ఓల్డ్) బ్రిడ్జి కింద నుంచి పోతుంది. గత 40 సంవత్సరాల క్రితం బండరాయితో కట్టిన ఈ బ్రిడ్జి ఒకే సారి వచ్చే వరద నీరు, మురికి నీరు వేగంకు కూలి పోయే పరిస్థితి ఉంది. అదే విధంగా ఈ బ్రిడ్జి నుంచి సుమారు 1 కిలోమీటర్ వరకు ఉన్న వాగులోకి ఈ నీరు చేరుతే, పోలాలు కొట్టుకు పోయే ప్రమాదం ఉంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వరదనీరుకు కూలిపోయే బ్రిడ్జి ను తిరిగి నిర్మించడంతో పాటు/ వాగును వెడల్పు చేసి, సిమెంట్ డ్రైనేజీ నిర్మించాలని ఆమె కోరారు.

# తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి

**- బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మేకల శ్రీనివాస్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తడిసిన వరి ధాన్యం ఐకేపి సెంటర్ల నుండి ఆంక్షలు లేకుండా త్వరగా తరలించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మేకల శ్రీనివాస్ అన్నారు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు బిజెపి ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని ఐకేపి సెంటర్ సందర్శించారు . బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆరు కాలం కష్టపడి రైతులు వరి ధాన్యం పండించి వరి పొలాలను కోసి, గవర్నమెంట్ నిర్ధారించిన తేమ శాతం వచ్చే వరకు ఎండబోసి వరికుప్పలు పోసి నెలలు దాటిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరలించడం లేదని ఆరోపించారు. అధికారులు కావచ్చు స్థానిక



ఎమ్మెల్యే కావచ్చు కేవలం మాటల వరకే వరి ధాన్యాన్ని త్వరగా తరలిస్తామని అంటున్నారు కానీ ఆ మాటలు చేతులలో లేదు. ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం ఇటీవల కురిసిన అకాల వానలకు తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు. కావున వెంటనే ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేశరతుగా కొనుగోలు చేసి, వెంటనే మిగిలిన ధాన్యాన్ని కూడా సెంటర్ నుండి తరలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తంగడ రాజేశ్వరరావు , ఒల్లే తిరుపతి, మామిడి ఉమేష్, పెంచాల శ్రావణ్ రైతులు రంగస్వామి, మల్లేశం, చిలుకల ఉషాలు, సమ్మయ్య, మేకల సమ్మయ్య , పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి నుంచి 5 లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఎన్ఎస్పిసిఎల్ ఒప్పందం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ నుంచి ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఛత్తీస్గఢ్ రాష్ట్రం దుర్గాపూర్ లో ఉన్న ఎన్ఎస్పిసిఎల్ గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డీఎం సుభాని సమక్షంలో సింగరేణి జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్ వి. రాజశేఖర్ రావు, ఎన్ఎస్పిసిఎల్ సీఈవో దివాకర్ కౌశల్, జనరల్ మేనేజర్లు నీల్ కమల్, పలాష్ లు అగ్రిమెంట్ పై సంతకాలు చేశారు. ప్రముఖ జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థ



ఆయన ఎన్టీపీసీ, మరియు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న జాయింట్ వెంచర్ కంపెనీ ఎన్ఎస్పిసిఎల్, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో దుర్గాపూర్ వద్ద ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ బొగ్గును సరఫరా చేయనున్నారు. సింగరేణి సంస్థ నాణ్యత గల బొగ్గును తగిన పరిమాణంలో సకాలంలో అందజేస్తుందని, కనుక తాము ఈ కంపెనీ నుంచి బొగ్గు కొనడానికి ముందుకు వచ్చామని ఎన్ఎస్పిసిఎల్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్లు శ్రీనివాసరాజు, సురేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఎలిగేడు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డి ఆర్ డి వో

**సూర్య ఎలిగేడు**

మండలం లోని సుల్తాన్ పూర్, దూళి కట్ట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధిషనల్ డి ఆర్ డి వో రవి కుమార్ సందర్శించారు. రైతులకు నష్టం కలిగించకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడ్ల తేమ శాతన్ని పరిగణలోకి



తీసుకోవాలన్నారు. సంబందించిన బుక్స్ వెరిఫికేషన్, రిసీట్స్,డేటా ఎంట్రీ, తూకం వేసిన వరి దాన్యాన్ని కొనుగోలు సంబందించిన రైస్ మిల్లుల కు తరలించాలని ఆదేశించారు. ఆయన తో ఎ పి ఎం సుధాకర్, సి సి లు ఆనంద్, జ్యోతి, మల్లేశం సిబ్బంది ఉన్నారు.

## నిరుద్యోగ యువత కు సువర్ణావకాశం

# ఈ నెల 18న మెగా జాబ్ మేళా

**-ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మెగా జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశమని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు కోసం సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ ఏరియాల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య



తెలిపారు. ఈ జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 18వ తేదీన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఏడవ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోపు వారై ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లో తమ దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. సుమారు 100 కు పైగా కంపెనీలు పాల్గొని సుమారు 3 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# విక్రమ్ రావు హఠాన్మరణం తీరని లోటు

**- టిడబ్ల్యూజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ ఎఫ్ డబ్ల్యూ జె) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం విషాదకర సంఘటనతో జర్నలిస్టు సమాజానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్ సుంక మహేష్ లు అన్నారు. గురువారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు మాట్లాడుతూ తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజం రంగంలో దేశవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందారని,ఢిల్లీ, లక్నో వంటి నగరాల్లో పలు ప్రఖ్యాత పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్గా సేవలందించారని అన్నారు. సుదీర్ఘకాలంగా లక్నోలో నివసిస్తూ జర్నలిస్టుల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలకు పైగా పోరాడారని గుర్తు చేశారు. 1984 నుండి ఐఎఫ్డబ్ల్యూజేకు ఆరు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికై, వృత్తి ధర్మం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన దాదాపు 200కు పైగా పుస్తకాలు రచించారని అన్నారు.దేశంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్, సభ్యులు సబ్బు సతీష్, శ్రీనివాస్, షాబీర్ పాషా, కాల్వల భాస్కర్ ఇరుగురాల ప్రశాంత్, మేడి దేవేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**- ఏఐటి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్**

**సూర్య ప్రగడపల్లి**

కార్మిక హక్కులపై దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఈనెల 20న జగిత్యాల జిల్లా కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాలు పోస్టర్ ను భూమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రం కు ముందు సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా



చట్టాలు మారుస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, ప్రజల జీవనోపాధిపై దాడి చేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ సంఘాలు సమ్మె చేయడం జరిగిందని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది అన్నారు. కేంద్రంలో జాతీయ సంఘాలు ఏఐటీయూసీ, సిఐటియు హెచ్ఎం ఎస్, ఐఎఫ్టియు, బి ఆర్ టి యు సంఘాలు ఉమ్మడిగా సమ్మెకు పిలుపునిచ్చా యని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంఘాలు ఫెడరేషన్లు, అసోసియేషన్లు జాతీయ సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, రాచర్ల సురేష్, సిగిరి రాజ్ కుమార్, ఆత్మకూరి రాజేష్, బొమ్మనశంకర్, కల్లేపల్లి సుధాకర్, తడగొండ అంజి, రావుట్ల స్వామి, కుంటల రాజయ్య, వడ్లూరి రవి, బండపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా నుండి డాక్టరేట్ పొందిన ప్రభాదేవి

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండలం, మాదాపూర్ గ్రామానికి చెందిన దాసరి ప్రభాదేవి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకుని గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసి, ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ప్రొఫెసర్ వి బి నరసింహ మార్గదర్శనంలో డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ సందర్భంగా ప్రభా దేవి మాట్లాడుతూ మా కుటుంబం మొత్తం విద్యాపరంగా అభివృద్ధి చెందడం ఎంతో గర్వకారణంగా ఉంది.



తనభర్త దాసరి నారాయణ, బంధువు దాసరి రవి ఇద్దరూ ఉస్మానియా యూనివర్సిటీలోనే పీహెచ్.డి చేశారు అని మరొక బంధువు దాసరి సాయి తేజ అమెరికాలో ఎమ్.ఎస్ చేస్తున్నారనీఈ విధంగా మా కుటుంబం అంతా ఉన్నత విద్యను అభ్యసించటం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని తెలిపారు.తన డాక్టరేట్ సాధనలో తోడ్పాటు అందించిన గురువులకు, కుటుంబ సభ్యులకు, బందు మిత్రులకు మాదాపూర్ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాకు సహకరించిన వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ నేను ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు విద్యాపరంగా అందుబాటులో ఉంటాను అని ఆమె పేర్కొన్నారు.దాసరి ప్రభాదేవి సాధించిన ఈ విజయంతో మాదాపూర్ గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు అభినందించారు.

## దుబాయ్ వారధి సంఘం ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామంలో గుర్రం వెంకట నరస య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందా డు.కాగా విషయాన్ని తెలుసు కొని దుబాయ్ వారధి సంఘం సభ్యులు



రూ.18500 ఆర్థిక సహాయం అందిం చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు దుబాయ్ వారధి సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు పల్లికొండ రాజు,గోపి,నరేష్, దుబాయ్ వారధి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రస్ట్ సహాయం...

**సూర్య మెట్‌పల్లి**

పట్టణానికి చెందిన బేతం హరీష్, మెట్టు రాజ్యం లు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



గురువారం మరణించిన వారి కుటుంబాల సభ్యులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, కంబ సురేష్, మణిదీప్, సన్నీ, రవితేజ పాల్గొన్నారు

## మాజీ హెూం గార్డ్ రాంచంద్రం కు సన్మానం

**సూర్య,రాయికల్**

హెూం గార్డ్ గా సేవలు అందించి పదవి విరమణ చేసిన డి.రాంచంద్రం ను జిల్లా ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురిసేంగ వేణు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా కురిసేంగ



వేణు మాట్లాడుతు నిజాయితీ నిబద్దతతో ప్రజలకు అనేక సహాయ సహకారాలు అందించుటలో ఎప్పుడు ముందుండే రామ్ చంద్రం క్షమశిక్షణ తో ఎందరో అధికారుల దగ్గర మంచి పేరు తెచ్చుకున్నారని, అయనకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు కురిసేంగ ప్రసన్న కుమార్,చింతకుంట సాయికుమార్,ఆత్రం రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలో చేరుటకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఈబిసి, దివ్యాంగ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో చేరుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 వ తరగతిలో 7.0 జిపిఏ గ్రేడ్ లేదా 400 మార్కులకు పైగా వచ్చిన వారు మాత్రమే అర్హులన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిభా, మున్సిపల్, జిల్లా పరిషత్ ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ, బెస్ట్ అవేలబుల్ పథకం కింద చదివిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ధరఖాస్తులు ఈ నెల 17 నుండి 31 వరకు ఆన్ లైన్ వెబ్ సైట్ http://telanganaepass. cgg. gov.in లో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. సంబంధిత ధ్రువ పత్రాలు జత చేయాలన్నారు

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్,




జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ లను బంటుపేట యువసేన అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, బంటుపేట యువసేన నాయకులు బొల్లుమల్ల నవీన్,సుమన్, మగ్గిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణి

**సూర్య బీర్పూర్**

బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామంలో నిరుపేద కుటుంబలకు మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు గుడిసే



జితేందర్ యాదవ్ గురువారం అందజేశారు. వెన్న లత కు రూ.30.000, పాముల అక్షయ్ కు రూ21.500 మొత్తం 51.500 రూపాయల. చెక్కులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజి ఉపసర్పంచ్ పూదురి రమేష్ పాల్గొన్నాడు

## బీర్పూర్ జెడ్పిహెచ్ఎస్ లో సమ్మర్ క్యాంప్ ముగింపు

**సూర్య బీర్పూర్**

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంప్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్పూర్ లో ఈ నెల 1 నుండి 15 వరకు 15 రోజులపాటు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు మండల పరిధిలోని ఆరు నుండి పదవ




తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ క్యాంప్ లో కోకో వాలీబాల్ యోగ ఫైన్ ఆర్ట్స్ కరాటే అథ్లెటిక్స్ పై శిక్షణ ఇవ్వబడింది. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. క్రీడాకారులకు ఉదయం అల్పాహారం అందించబడింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప రమేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, కాంప్లెక్స్ సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, పీడీలు లక్ష్మణ్, అంజయ్య , ఉపాధ్యాయులు రవి , సిఆర్పి సురేష్ , పిఈటి రాకేష్,కరాటే మాస్టర్ ప్రవీణ్, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు .

## పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

పదోన్నతి ఉద్యోగ బాధ్యతను పెంచుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని జిల్లా



ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన జాదవ్ గోకుల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఏ ఆర్ ఎస్ ఐ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు , రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సామాజిక సేవా విభాగంలో కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డును ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో యూనివర్సిటీ అధికారు లు అందించగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం వద్ద వాకింగ్ చేస్తున్న కాయితి శంకర్ ను గుర్తించి



ఎమ్మెల్యే కారులో నుండి దిగి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ని పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు. కాయితి శంకర్ కు సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వకారణమని ఆయన చేసిన సేవలను కొనియాడారు

## ప్రమాద బీమా చెక్కు అందజేత

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

గాయత్రి బ్యాంకు కోరుట్ల శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమం లో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన శివరాత్రి సాగర్ ప్రమాదవ శాత్తు మరణించగ మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు



గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని తల్లి అయిన శివరాత్రి లక్ష్మికి లక్ష రూపాయల చెక్కును కోరుట్ల I/C తహసీల్దార్ ఎండీ ఫారూక్, బ్రాంచి మేనేజర్ పి రోహిత్ అందజేశారు.ఈ సందర్భంగా కోరుట్ల I/C తహశీల్దార్ ఎండీ ఫారూక్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ ల తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

# వలస కార్మికుల పిల్లలకు విజయవంతంగా విద్యా బోధన

## - విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా విద్యాబోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామని అన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వీరికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా



వైద్య పరీక్షలు చేయించామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామని అన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ఉపాధ్యాయులు వీరికి చక్కని విద్యా బోధన అందించారని అన్నారు. అందువల్ల పిల్లలకు పాఠశాల పట్ల, విద్య పట్ల ఇష్టం పెరిగిందని తెలిపారు. వీరు భవిష్యత్తులో వారి రాష్ట్రాలకు వెళ్లిన తర్వాత కూడా చదువుపై దృష్టి ఉంచే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యను అభ్యసించారని, పూర్తిస్థాయిలో, పూర్తి విద్యా సంవత్సరం చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యజమానులు, తల్లిదండ్రులు ఈ దిశగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

**- జింకల పార్క్ సందర్శన**

వలస కార్మికుల పిల్లలతో నిర్వహించిన సమావేశం అనంతరం వారిని విద్యా శాఖ అధికారులు జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు. పిల్లలు ఉత్సాహంతో పార్కులో ఉల్లాసంగా గడిపారు.

# రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారం

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ - హరీష్ రావుపై రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కొప్పుల

**సూర్య కరీంనగర్**

రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. హరీష్ రావుపై రేవంత్ వ్యాఖ్య లను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ని చేశారు మమ్మల్ని అడిగి చేశారా? ఆయన్ను ఎందుకు పెట్టారు దళితుడికి ఎందుకు ఇవ్వలేదు అని మేము అడిగామా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని అన్నారు. ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా



వచ్చిన రాష్ట్రం కనుక కేసీఆర్ తప్ప ఎవ్వరు సీఎం అయినా రాష్ట్రానికి నష్టం జరిగేది. రేవంత్ రెడ్డి సీఎం అయినంక చూస్తున్నాం రాష్ట్రం పరిస్థితి ఏమయిందో ఖర్గే AICC డమ్మీ అధ్యక్షుడు, నడిపేదంతా రాహుల్ అని జనానికి తెలియదా? సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ జపం తప్ప కాంగ్రెస్‌లో ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ నాయకత్వంలో పని చేద్దాం అని రేవంత్ అంటారే తప్ప ఖర్గే నాయకత్వం గురించి మాట్లాడతారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే దామోదర రాజనర సింహను లేదా వివేక్ వెంకటస్వామిలను ముఖ్య మంత్రిని చేయండి. కెసిఆర్ క్యాబినెట్‌లో నేను చీఫ్ విప్‌గా, మంత్రిగా పని చేసిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారనుకుంట అని అన్నారు. సీఎం పదవిలో ఉంటూ వేరే వాళ్ళను సీఎం అనే స్థాయికి రేవంత్ వెళ్లాడంటే ఆయన మతి భ్రమించింది అనుకోక తప్పదు. ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల దళిత డిక్లరేషన్ అమలు గురించి రేవంత్ ఆలోచించాలి. బీఆర్ఎస్ నాయకత్వం గురించి తర్వాత ఆలోచించవచ్చు అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘువీర్ సింగ్, గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి

**సూర్య కరీంనగర్ టౌన్**

గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈదుల్ అజ్హ బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించా లని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, నాయకులు గురువారం ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి, గౌష్ ఆలంలను వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రములు అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్‌లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న చిన్న దూడలు వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని వెటర్నరీ డాక్టర్లు ధృవీకరించిన సర్టిఫైడ్ జంతువులను మాత్రమే కొనుగోలు చేయాలని, వారసంతల్లో ఆవులు వెళ్లకుండా ఈ బక్రీద్



మాసం సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఖుర్బానీ కోసం ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉండి పండుగ జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని, గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ముస్లింల పరంగా తాము ప్రభుత్వానికి, పోలీసులకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. కానీ గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లో తీసుకొని సోషల్ మీడియాలో అభూత కల్పనలు కల్పితాలు సృష్టించి, గొడవలకు కారణమయ్యే వారిపై, ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టే మూకల కదలికలపై నిఘా పెట్టి, నియంత్రించాలని, గోరక్షకుల ముసుగులో అనవసరంగా రాద్ధాంతం చేస్తే వారికి తమ వైపు నుండి గట్టి గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు అతిన, ఖాజా, మాజీ కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అలిబాబా, కోశాధికారి ఇబ్రహీం, నాయకులు అబ్దుల్లా అసిమ్, అబ్దుల్ సమీ, మాజిద్ హుస్సేన్, అల్మాస్, అబ్దుల్లా ఖాన్ పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో బాక్స్ క్రికెట్ ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో నూతన శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్‌ను హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని, పాఠశాల వారు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శస్త్ర పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లికి చెందిన చట్టు కనక రాజు (50) మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడు జీవనోపాధి గురించి విదేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూంటాడు. గత ఆరు నెలల క్రితం చివరి సారిగా వేరే దేశం నుండి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసైనాడు, రోజు త్రాగి వస్తూ భార్య, పిల్లలతో గొడవపడుతూ ఉండేవాడు. తేదీ 14-05-2025 రోజు మద్యం త్రాగి వచ్చి ఇంట్లో వాళ్ళతో గొడవపడి వెళ్ళినాడు. ఈ క్రమంలో మృతుడు గడియ పెట్టుకొని తాగిన మైకంలో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదనీ కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

# దుర్షేడ్‌లో భక్తులకు శివాలయం అందుబాటులో ఉండాలి

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



భక్తులకు శివాలయం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామవాసులు కోరారు. ఉదయం వచ్చి పూజారి పూజలు నిర్వహించి వెళ్లిపోవడంతో భక్తులకు దర్శించుకునేందుకు వీలు లేకుండా పోయింది. దీనితో భక్తులు నిత్యం దేవాలయ తలుపులు తెరిచి ఉంచినట్లయితే మొక్కులు తీర్చుకునే పరిస్థితి ఉంటుందని స్థానికులు తెలిపారు. కావున ఎండోమెంట్ అధికారులు మొద్దు నిద్ర వీడి తక్షణమే భక్తులకు న్యాయం జరిగే విధంగా దేవాలయం అందుబాటులో విధంగా కృషి చేయాలని కోరారు.

# అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ చోరీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన వేముల రమేష్ ఇంట్లో బుధవారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ గుర్తు తెలియని వ్యక్తి చోరి చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి ఒంటి గంటకు కాకతీయ కాలనీలోని రమేష్ ఇంట్లోకి ఓ గుర్తు తెలియని వ్యక్తి గేటు దూకి వచ్చాడు. అటు ఇటు వెతికి ఇంటి ఆవరణలో ఉంచిన గ్యాస్ సిలిండర్ ను ఎత్తుకొని గుట్టుచప్పుడు కాకుండా పరారయ్యాడు. ఇంటి యజమాని రమేష్ ఉదయం ఇంటి ముందట వస్తువులు చిందర బంధరగా పడి ఉండడాన్ని చూసి తన ఇంట్లో ఉన్న సిసి పుటేజి చూడగా ఒక వ్యక్తి గోడదూకి సిలిండర్ ను ఎత్తుకెళ్లిన విషయం బయటపడింది. గతంలో కూడా సిలిండర్ ఎత్తుకెళ్లిన సంఘటన వారింట్లో జరిగింది. కేవలం సిలిండర్ మాత్రమే ఎత్తుకెళ్లడం తెలిసిన వారి పని అయి ఉంటుందని బాధితుని అనుమానం. బాధితుని ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు ఘనంగా కరీంనగర్‌లో డిఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముని గోపాల్, నరేష్, మహేందర్, సుంకపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనువంశిక వైద్యం చట్టరీత్యా నేరం

### - ఎలాంటి అర్హత లేకుండా వైద్యం చేయరాదు
### - పిఎంపి ఆర్ఎంపిలు నిబంధనలు పాటించాలి
### - "సూర్య" కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

**అనువంశిక వైద్యం చట్టారీత్యా నేరమని జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సూర్య ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వైద్య శాఖలోని పలు నియమ నిబంధనల గురించి వివరించారు.**

**సూర్య: అనువంశిక వైద్యం అంటే ఏమిటి**

**జిల్లా వైద్యాధికారి:** పూర్వకాలంలో వైద్య రంగాన్ని ఉపాధిగా మార్చుకుని తరతరాలుగా వైద్య వృత్తిని కొనసాగించడాన్ని అనువంశిక వైద్యం అనేవారు. అయితే ప్రస్తుతం అనువంశిక వైద్యాన్ని నిషేధించడం జరిగింది. రోగికి చికిత్స అందించాలంటే తప్పనిసరిగా అర్హత కలిగి ఉండాలి

**సూర్య: అనువంశిక వైద్యం చేసే వారిపై మీరు తీసుకునే చర్యలు**

**జిల్లా వైద్యాధికారి:** అనువంశిక వైద్యాన్ని పూర్తిగా నిషేధించినందున ఎవరైన అనువంశిక వైద్యం చేస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా ఇటువంటి వారిని వైద్యులుగా నమ్మి మోసపోవద్దు. ఎవరైనా అనువంశిక వైద్యం చేస్తున్నట్టు గుర్తిస్తే మాకు సమాచారం ఇవ్వండి.

**సూర్య: ఆర్ఎంపిలు ఎలాంటి చికిత్స చేయవచ్చు**

**జిల్లా వైద్యాధికారి:** ఆర్ఎంపిలను వైద్యులుగా గుర్తించలేం కావున వారు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో సమీప ఆసుపత్రులను వెంటనే తరలించాలి. గ్లూకోస్ పెట్టడం కాని, శస్త్ర చికిత్సలు చేయడం, ప్రిస్క్రిప్షన్ లు రాయడం, లైసెన్స్ లేకుండా మందులు అమ్మడం చేయరాదు.

**సూర్య: స్టెరాయిడ్స్ మందులు అంటే ఏమిటి**

**జిల్లా వైద్యాధికారి:** రోగులకు చికిత్స అందించే సమయంలో వారికి తక్షణ ఉపశమనం కోసం స్టెరాయిడ్స్ వాడుతుంటారు. ఈ మందులు ఉత్ప్రేరకాలుగా పని చేసి తీవ్రమైన నొప్పుల నుండి తక్షణ ఉపశమనం ఇస్తాయి. అయితే ఈ మందులు మోతాదు మించి వాడినా, ఎక్కువ సార్లు వాడినా ప్రణాలకే ప్రమాదం.

**సూర్య:జిల్లాలో కొందరు ఆర్ఎంపిలు స్టెరాయిడ్స్ వాడుతున్నారు**

**జిల్లా వైద్యాధికారి:** ఆర్ఎంపిలు ఇంజక్షన్లు కూడా వేయరాదు. అందులోనూ స్టెరాయిడ్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ వాడరాదు. వైద్య నిపుణుల పర్యవేక్షణలోనే అదికూడా తప్పనిసరి పరిస్థితుల్లో స్టెరాయిడ్స్ వాడాలి. జిల్లాలో కొందరు ఆర్ఎంపిలు స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు తెలిసింది. వారు తీరు మార్చుకోకుంటే అట్టి క్లినిక్‌లపై దాడులు నిర్వహించి సీజ్ చేస్తాం. సంబంధిత ఆర్ఎంపిలపై కేసులు నమోదు చేస్తాం

**సూర్య: నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.**

**జిల్లా వైద్యాధికారి:** ప్రైవేటు ఆసుపత్రును తరచూ తనిఖీ చేస్తున్నాం. రిజిస్ట్రేషన్‌లో పేరు నమోదై ఉన్న వైద్యులే చికిత్స చేయాలి. పేరు ఒక వైద్యునిది ఉండి మరొకరు చికిత్స చేస్తే చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రుల్లో అర్హతలు ఉన్న వారే సిబ్బందిగా కొనసాగాలి. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు, ఇల్లీగల్ అబార్షన్లు చేయడం చట్టారీత్యా నేరం. మెడికల్ ల్యాబ్ లు కూడా అన్ని అర్హతలు కలిగి ఉండాలి.

**సూర్య: భస్తీ, పల్లె దావఖానాల పరిస్థితి**

**జిల్లా వైద్యాధికారి:** భస్తీ, పల్లె దావఖానాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి చికిత్స అందిస్తున్నారు. ఆర్బిఎస్కే లో 10 వాహనాలు నిరంతరం తిరుగుతుంటాయి. ఇందులో 40 మందికి గాను 39 మంది ఉన్నారు. వీరు జిల్లాలోని ప్రతి అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాల ల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేస్తుంటారు. 2500 మంది పిల్లల్లో దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించి వారికి కంటి అద్దాలు అందజేశాం. జిల్లాలో వైద్య సేవలు మరింత విస్తరింపజేస్తాం. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తాం

# అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి

### - రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది.గురువారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన పంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

### - జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిజీతేల్లా రుద్రంగి మండలంలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వెల్లడించారు. శుక్రవారం మంత్రుల పర్యటన సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రుద్రంగి మండలంలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సభ ప్రాంగణంలో విఐపి,జనరల్ గ్యాలరిలో పోలీసు బందోబస్తు,రూట్ బందోబస్తు,విఐపి పార్కింగ్,జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, డిసిర్బీ డిఎస్పీ శ్రీనివాస్,సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుకర్, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్.ఐలు రమేష్, మధుకర్ లు పాల్గొన్నారు

## సరదా మాటున... ప్రమాదం

### - ఈతకు వెళ్లి నీట మునిగి యువకుడి మృతి

**సూర్య ఎలిగేడు**



వ్యవసాయ బావిలో బుధవారం సాయంత్రం స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం ఉదయం లభ్యం అయింది. ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో గోదావరిఖనిలోని జై భీమ్ నగర్ కు చెందిన ముస్కె రాజీవ్ గాంధీ (35)తన స్నేహితులతో కలిసి ముప్పిరితోటలో బుధవారం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ జాతరలో పాల్గొన్నారు. అనంతరం సరదాగా ఈత కొట్టేందుకు సాయంత్రం వ్యవసాయ బావిలోకి దిగారు. ముషికే రాజీవ్ గాంధీకి ఈత రాకపోవడంతో బావిలో గల్లంతు అయ్యాడు. వెంటనే స్నేహితులు స్థానికులకు సమాచారం అందించడంతో బావిలో గాంధీ ఆచూకీ కోసం వెతికారు. గురువారం ఉదయం జూలపల్లి పోలీసులు, పెద్దపల్లి, గోదావరిఖని చెందిన రెస్క్యూ టీం తో వెతికించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడికి తల్లి తో పాటు అక్క, చెల్లి ఉన్నారు. గతంలోనే తండ్రి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా దారుల ముందస్తు బైండ్ ఓవర్

### - కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం నగరలే ఆదేశానుసారం కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి నగునూర్, వల్లంపహాడ్, బొమ్మకల్, కరీంనగర్ తదితర ఏరియా లోని ఇసుక అక్రమ రవాణా దారులతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని గ్రామస్థులతో పాటు పాటుగా గతంలో కేసులు నమోదైన యజమానులు, పాల్గొన్నారు. ఆ తరువాత గతంలో ట్రాక్టర్స్‌లలో ఇసుక అక్రమ రవాణా చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన వల్లంపహాడ్, నగునూర్, బొమ్మకల్ గ్రామం దుర్శేడ్ గ్రామస్తులు తొమ్మిది మందిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ హాజరు పరిచి ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయనైనది అని తెలిపారు.

# రోడ్డుపైనే ధాన్యం ఆరబోత

## - రహదారులపై వరికుప్పలు ప్రమాదాలకు నిలయాలు
## - ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...???
## - రైతులకు అవగాహన కల్పించాలంటున్న ప్రజలు



**సూర్య, వీణవంక**

రోడ్లపై ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబోయడానికి రోడ్లను వినియోగించుకుంటున్నారు. వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకుంటున్నారు. ఉదయం ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి రాత్రిళ్లు అక్కడే ఉంచుతున్నారు. రాత్రి సమయంలో కుప్పలు గమనించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతేడాది మండల పరిధిలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు.

**- రహదారులపై వరి కుప్పలు ప్రమాదాలకు నిలయాలు...**

వరి కోతలు పూర్తయ్యాక రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి బాహ్యవలయ రహదారిపైకి తీసుకొస్తున్నారు. ధాన్యం ఆరబోతకు కల్లాలు లేకపోవడంతో రహదారినే కొనుగోలు కేంద్రాలుగా వాడుతున్నారు. పంట ఉత్పత్తులు ఆరబెట్టేందుకు కల్లాలు, కొనుగోలు కేంద్రాలు లేక ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. గత్యంతరం లేక రహదారులపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. ప్రతి సీజన్ లో రోడ్లపైనే వరి ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల ప్రమాదాలకు నెలవవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్ లో ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయిన కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ధాన్యం ఆరబోత ఇబ్బందులతో ఆయా గ్రామాల్లో చాలా మంది రైతులు ఇప్పటికే రైస్ మిల్లులకు విక్రయిస్తున్నారు.

**- ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా...?**

ధాన్యం రోడ్లపై ఆరబోస్తుండడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని సమయాల్లో ప్రాణాలు కూడా పోతున్నాయి. గతేడాది రోడ్డుపై ధాన్యం కుప్పల పక్కన ఉన్న రాయి తగిలి అక్కడికక్కడే చనిపోగా ఈ సంవత్సరంలో కూడా ఇటీవల మామిడాల పల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మనమ్మ ఆరబోసిన వరి ధాన్యం వద్ద పడిపోవడంతో హాస్పటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 15న మరణించింది దీంతో భర్త సమ్మిరెడ్డి, కుమారులు అవయవ దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అయితే రోడ్లపై నూర్పిడీలు చేయకుండా,



ధాన్యం ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లపై పెద్ద పెద్ద బండలను పెట్టకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని వాహన దారులు, ప్రయాణికులు పోలీసులను కోరుతున్నారు.

**మా ఇంట్లో జరిగిన సంఘటన మరెవరికి జరగకూడదు...**

**- మృతురాలి కొడుకు కొమ్మిడి అజిత్ రెడ్డి....**



ఇటీవల మా అమ్మ కొమ్మిడి మనమ్మ రోడ్లపై వరి ధాన్యం ఉండడంతో జారి పడటంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స పొందుతూ ఈ నెల 15న చనిపోయిందని కొమ్మిడి అజిత్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు దీనిపై స్పందించి తక్షణమే రోడ్లపై నుండి వరి కుప్పలను తీయించాలని పేర్కొన్నారు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం కల్లాలని ఏర్పాటు చేసి ఇటువంటి సంఘటనలు మరొకసారి జరగకుండా చూడాలని అన్నారు.

## శాతవాహన వర్సిటీలో న్యాయ కళాశాలకు
# బార్ కౌన్సిల్ అనుమతి రావడం పట్ల బిజెపి శ్రేణుల హర్షం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూశాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు , లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, బండి సంజయ్ కుమార్కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి , పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,విశ్వప్రసాద్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి, బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు, ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ ,చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము, అడిచర్ల రాజు, మామిడి చైతన్య, బండారి గాయత్రీ దేవి , మల్లేశం, వాసు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేగా రైతుల సమావేశం

**సూర్య కొత్తపల్లి.......**



కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన మేగా రైతుల సమావేశం అద్భుత విజయాన్ని సాధించింది. వెలిచాల,దేశరాజ్‌పల్లి, వనర%శీ%, కట్నేపల్లి, కృష్ణాపూర్, గుమ్లాపూర్ వంటి 10 గ్రామాలను కవర్ చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రైతులు ఈ సమావేశంలో పాల్గొనడం ద్వారా చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో %=దీవీ% నరేష్ కుమార్ బాహుబలి ప్లస్, ధనదేవ్ ప్లస్, జుంగీ మరియు బౌన్సర్ వంటి పత్తి ఉత్పత్తులపై %ఎశ్రీశ వఎష్త్రఅశ్రీశ్రీవ% పంటల పద్ధతుల గురించి చర్చించారు. కొత్తగా ప్రారంభించిన %ఐ×-రాజూవవఎ దీ ఎశ్రీశ్ వఎష్త్రఅశ్రీశ్రీవఎ శీట ఎణూూ% గురించి కూడా వివరించారు. మహైకో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్ ఇంచార్జ్ %దీవీ% లునవత్ శ్రీకాంత్ గారు 55%=95, 54=%80 మరియు 54%=%78 వంటి పత్తి ఉత్పత్తులు మరియు %వీ=వీ% 4060 మైదా పంటలపై చర్చించారు. ఈ ఉత్పత్తుల ద్వారా రైతులకు అధిక దిగుబడులు మరియు లాభాలు ఎలా ఉంటాయో వివరించారు.ఈ సమావేశం రైతులకు కొత్త పంటల పద్ధతులను, నూతన సాంకేతికతలను తెలుసుకునే మంచి అవకాశం కల్పించింది. రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు మరియు కొత్త పంటల %ఎఐశ్రీఅజు-అశీఅ% పై ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ విధంగా, కొత్తపల్లి గ్రామంలో జరిగిన మేగా రైతుల సమావేశం రైతులకు ఎంతో ప్రయోజనకరమైనదిగా అని తెలిపారు.

## కిట్స్ లో ఎన్.సి.సి అడ్వాన్డ్ లీడర్ షిప్ క్యాంప్

**సూర్య, హుజూరాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులకు అడ్వాన్స్ లీడర్ షిప్ క్యాంపు ను లెఫ్టినెంట్ కల్నల్ ఏకే జయంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో 9వ బెటాలియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్.సి.సి ద్వారా ఉత్తమ బాధ్యత కలిగిన పౌరులు తయారవుతారని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఎన్.సి.సి క్యాడేట్లకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లీడర్ షిప్ క్వాలిటీస్, పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎస్.ఎస్.బి సెలెక్షన్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ టు బాటిల్ క్రాఫ్, వెపన్ ట్రైనింగ్, హెల్త్ అండ్ హైజిన్, డ్రిల్ విత్ వెపన్ లలో శిక్షణ ఇస్తారని అన్నారు. అనంతరం నిజామాబాద్ సునీల్ అబ్రహం మాట్లాడుతూ భారత సాయుధ దళాలలో ప్రవేశానికి కావలసిన శిక్షణ ఇస్తారని అన్నారు. జాతీయ సమగ్రత, క్యారియర్ ఆపర్చునిటీస్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కిట్స్ ఎన్.సి.సి అధికారి మేజర్ డాక్టర్ కె. రవీంద్రబాబు మాట్లాడుతూ అడ్వాన్స్ లీడర్ షిప్ క్యాంప్ లో 310 క్యాడెట్లు పాల్గొంటున్నారని, ఈ క్యాంపు మే 25న ముగుస్తుందని, అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి అధికారులు మేజర్ సాగర్ సింగ్, సుబేదార్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

పాక్ ఉగ్రవాదంపై భారత సాయుధ బలగాలు సాధించిన విజయం పట్ల జగిత్యాల పట్టణంలో భారత్ సురక్ష సమితి నాయకులు గురువారం తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కావడం, భారత్ తో కాల్పుల విరమణకు పాక్ దిగి రావడంతో దేశవ్యాప్తంగా ప్రజలు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారు అని అన్నారు . భారత్ సురక్ష సమితి నాయకులు జాతీయ పతాకాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, అక్కినపెల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, జనార్ధన్ రెడ్డి, బొయినీ పద్మాకర్, వేముల పోచమల్లు, మ్యానా సుధాకర్, నారెందుల శ్రీనివాస్, గంగ్ర ప్రవీణ్ రావు, చంద సుగుణకర్ రావు, బండి సత్య నారాయన, రాజేందర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, వేముల దేవరజ%శీ%, కొత్తకొండ బాలన్న, కొంద్రు శ్రీనివాస్, వీరన్న, రామచంద్రం , గంగాధర్ , సంపత్ రావు, బొంధుకురీ శ్రీనివాస్, చంద్రశేఖర్, తునికి అంజన్న, పెండెం గంగాధర్, మాజీ సర్పంచ్ కరుణాకర్, జిల్లా కోశాధికారి మమిడల రాములు, వేముల దేవరజం, చీటీ శేఖర్ రావు, చెన్న రత్నాకర్, అంజన్న, పరందం, విఠల్, గదను భుమన్న , రాపర్తి రవి, గంగాధర్, సిరిపురం గంగారాం, బరతపు లింగారెడ్డి, ముస్కం శ్రీనివాస్ గౌడ్ , సంపత్ రావు , రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో మున్నూరు కాపుల లెక్క తేల్చాలి

## - ముకాస రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40 లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగననలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే సందర్భంగా వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మన సంఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని, ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు అన్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే మన బలం, సత్తా చాటాలని అవసరముందన్నారు. మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామకానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్, నాయకులు తూముల శ్రీనివాస్, కొప్పుల మహేష్, కందుకూరి అంజయ్య, దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్, సాయి, బైరెడ్డి సాగర్, ఆకుల సాంబ, జొన్నల రవి, ఆకుల రాజిరెడ్డి, ఆడప లక్ష్మన్, బత్తుల రాజయ్య, పాల్గొన్నారు.



## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య మంథని**

మంథని మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసి యేషన్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంథని మండల అధ్యక్షులుగా రెండవసారి క్యాతం కుమార్, ఉపాధ్యక్షులుగా నూక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజు, కోశాధికారిగా కనుకుంట్ల పురుషోత్తం, అడిషనల్ సెక్రటరీగా ఆరే కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరకాల కోటేశ్వర్, సలహాదారునిగా మోతుకూరి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్ ల నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదని, డూప్లికేట్ మందుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాపార పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యూనియన్ వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, మెడికల్ దుకాణాల యజమానులు జె ఎస్ రెడ్డి. ఇల్లందుల రాము, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు, జిల్లా యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్న ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని నిమ్మనపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సన్న ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేశారు. రైతులు రోడ్డెక్కి రహదారికి అడ్డుగా ట్రాక్టర్లను నిలిపివేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించి నెల గడుస్తున్న సన్నపు వడ్లు కొనట్లేదని, ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ అనడంతో సన్ అవార్డులు వేశామని తెలిపారు. సన్న వడ్లను కొనకపోవడంతో వడగండ్ల వర్షం వల్ల తడుస్తున్నాయని, ఎన్నిసార్లు ఆరబోయాలని వాపోయారు.

**- రైతులకు కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట....**

రైతులకు కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వివాదం మొదలై తోపులాట జరిగింది. అంతేకాక ఆగ్రహించిన రైతులు ఓ కాంగ్రెస్ నాయకుని పై చేయి చేసుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలానికి పెద్దపల్లి ట్రైనింగ్ ఎస్సై మధుకర్ చేరుకుని రైతులకు సర్ది చెప్పి నిలిచి ఉన్న వాహనాలను పంపించారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**సూర్య- కోరుట్ల**



గాయత్రి బ్యాంకు కోరుట్ల శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమం లో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన శివరాత్రి సాగర్ ప్రమాదవ శాత్తు మరణించగ మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమదవ భీమా సౌకర్యం ద్వారా అతని తల్లి అయిన శివరాత్రి లక్ష్మి కి 1 లక్ష రూపాయల చెక్కును కోరుట్ల %×/జ% తహసీల్దార్ ఎండీ ఫారూక్ , బ్రాంచి మేనేజర్ పి రోహిత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల %×/జ% తహశీల్దార్ ఎండీ ఫారూక్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ ల తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. %ూవీ% లలో నగదు అన్ని వేళల అందుబాటులో ఉంచడం ద్వారా కోరుట్ల ,పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని ఇప్పుడు బ్యాంకింగ్ కరెస్పాండెంట్ నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా కోరుట్ల పరిసర గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ పి రోహిత్ మాట్లాడుతూ తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5700/- తో రుణాలను అందిస్తున్నాము. కోరుట్ల పరిసర గ్రామాలలో 22 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించామని తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవాలని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకి కావాల్సిన ఫోటో ,జీరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని కనీసం 3 ఎకరాలు ఉన్నవారికి గరిష్టంగా లక్ష యాభై వేల రూపాయలు వరకు వ్యవసాయ రుణాలని అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

## ఫెర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**.సూర్య బోయినపల్లి..**

మండలం ఫెర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యూనియన్ అధ్యక్షులుగా అల్లూరి రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షులుగా కల్లేపల్లి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా చిట్టి మల్ల అరవింద్, సహాయ కార్యదర్శిగా రంగు నరేష్, కోశాధికారిగా మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి లను ఈరోజు జరిగిన బోయిన్పల్లి మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ సీడ్స్ అండ్ ప్రెసెంట్ సభ్యులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ అధ్యక్షులైన రవీందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉపాధి పనులను ఇష్టారాజ్యంగా చేపట్టారని మండిపడ్డ ప్రిసైడింగ్ అధికారి.

**- ఎండిన మొక్కల స్థానంలో మొక్కలు నాటాలి.**

**- అధికారుల తీరుపై అసంతృప్తి**

**- మండల సామాజిక తనిఖీలో మదన్ మోహన్**

**సూర్య - కథలాపూర్**

2024- 2025 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సామజిక తనిఖీ నిర్వహించారు. డి పి ఆర్ వో, మండల ప్రత్యేక అధికారి , డి ఆర్ డి వో మదన్ మోహన్ మండలంలో ఉపాధి హామీ పనులను పూర్తిగా అసంపూర్తిగా చేపట్టారని, అధికారులపై మండి పడ్డారు. కూలీలు పనులకు వెళ్లకుండా హాజరు నమోదు చేశారని, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ చేయకపోవడంతో ఉపాధి హామీ పనులను ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆగ్రహించారు. పనికి వచ్చిన కూలీలకు తక్కువ వేతనం ఇవ్వడమెంటని ప్రశ్నించారు. గాంధీ జయంతి రోజు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా సభలు నిర్వహించి పనులను గుర్తించడంలో విఫలం చెందారని మండిపడ్డారు. క్యాష్ బుక్కులు క్షేత్రస్థాయిలో నిర్వహించలేదని తనిఖీ బృందం గుర్తించినట్లు తెలిపారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో మొక్కలు నాటి నీళ్ళు పోసి ఎండిపోకుండా చూడాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శుల జిపి ఖాతాల్లో జమ చేసి ఏజెన్సీలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎ వి వో దేవేందర్ రెడ్డి, అంబుడ్స్మెంట్ అధికారి కృష్ణ రెడ్డి, ఎం పి డి వో శంకర్, ఎ పి వో రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు , ఈ సి, ఎఫ్ ఏ పానుగంటి సాగర్ తదితరులు ఉన్నారు.

## గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**-100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు -నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి -సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాల తో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాల్లో కూడా త్వరలో ప్రారంభిస్తు న్నామన్నారు. యువతలో నైపుణ్యాలను పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

## చిన్నారుల్లో చైత్యనం నింపుతున్న గ్రీన్ ఇండియా హరితసేన

**సూర్య బోయినపల్లి..**



తన జన్మదినం సందర్భంగా హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన చిన్నారి బండరి వియాన్షి.. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్ రాంనగర్ లోని మొక్కలు నాటిన బండారి వెంకటేష్ యశస్వినీల కుమార్తె బండరి వియాన్షి.

# వేసవి దుక్కులు - రైతులకు లాభాలు

### - వ్యవసాయం అనేది నిత్యకృత్యం

### -కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త తాటికొండ వినోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

వ్యవసాయం అనేది నిత్యకృత్యం, రైతు లకు పని లేని రోజు అంటూ ఉండని, చేయాలనుకుంటే ఏ కాలంలోనైనా పనులకు కొదవలేదని రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త తాటికొండ వినోద్ కుమార్ అన్నారు. అన్ని కాలాల్లో రైతులు పొలాల్లో బిజీగా గడుపుతుంటారని, వేసవిలో ఎండలకు భయపడి కొంత విరామం ఇస్తుంటారని, కానీ ఈ కాలంలోనూ రైతులు చేసుకోవడానికి పొలం పనులు చాలానే ఉంటాయని, వచ్చే వర్షాకాలం నాటికి పంటలు వేయడానికి ఇప్పటి నుంచే దుక్కులు సిద్ధం చేసుకునే పనుల్లో రైతులు నిమగ్నమైపోవచ్చని తెలిపారు. ఎండాకాలంలో పొలంలో చేసే పనులను బట్టే పంట దిగుబడి ఉంటుందని చెబుతుంటారని, వేసవిలో దుక్కులను లోతుగా దున్నుకోవడం వలన రైతులకు వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయని, వేసవి దుక్కులు చేయకుంటే తలెత్తే నష్టాలు, చేస్తే కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకోవాలన్నారు.





**వేసవి దుక్కులు దున్నకుంటే:-**

వేసవి దుక్కులు దున్నకుంటే కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి నీటిని, పోషక పదార్థాలను గ్రహిస్తూ భూసారం తగ్గడానికి కారణమవుతాయి. భూమిలోని లోతైన పొరల నుంచి కూడా తేమను తీసుకుంటూ, ఆవిరి రూపంలో బయటకు పంపుతాయి. దీని వల్ల ముడి పోషకాల కొరత ఏర్పడి తర్వాత వేసే పంటలకు అత్యధిక మోతాదుల్లో రసాయన ఎరువులు వాడవలసిన అవసరం ఉంటుంది. పంట కోసిన తర్వాత దుక్కి దున్నకుండా వదిలేయడం వల్ల మళ్లీ వర్షాకాలం వచ్చిన తర్వాత భూమిని దుక్కి చేసి, సిద్ధం చేసేందుకు ఆలస్యమవుతుంది. దీంతో వేసవి దుక్కులు చేస్తున్న రైతు పంటను సరైన సమయాల్లో విత్తుకోలేరు.

**ప్రయోజనాలు:-**

చీడపీడల నివారణ: వేసవి కాలంలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు మొదలైనవి భూమిలో ఆశ్రయం పొందుతాయి. వేరుశనగ, చెరుకు, పండ్ల చెట్లను ఆశించే వేరు పురుగులు, అపరాలు, పత్తి, కంది మొదలైన పంటలను ఆశించే పచ్చ పురుగు, లద్దె పురుగు, బొంత పురుగు, దాసరి పురుగులు కోశస్థ దశ లో భూమిలోనే ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసినప్పుడు రెక్క పురుగులు ప్యూపాల నుంచి బయటకు వచ్చి తిరిగి పంటలను ఆశించి నష్ట పరుస్తాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడం వల్ల నేలలో ఉన్న చీడపురుగుల కోశస్థదశలు, గుడ్లు బయటపడి ఎండ వేడికి చనిపోతాయి.

**కలుపు నివారణ:-**

వేసవి దుక్కులు చేయడం వల్ల బహు వార్షిక కలుపు మొక్కలైన తుంగ, గరిక, రెల్లదర్భ వంటివి నాశనమవుతాయి. కలుపు మొక్కలు ప్రత్యక్షంగా నష్టం కలిగించడంతో పాటు పరోక్షంగా చీడపీడలకు ఆశ్రయం ఇచ్చి పంట నష్టానికి కారణమవుతాయి.

**నేలలో నీటి నిల్వ :-**

వేసవి దుక్కులను వాలుకు అడ్డంగా చేసుకోవాలి. వాలు వెంట దున్నితే నేల కోతకు గురవుతోంది. సాళ్ల వెంట నీరు పరుగెత్తి సారవంతమైన మట్టి వాలుకు కొట్టుకుపోతుంది. వేసవి దుక్కులు చేసే ముందు పొలంలో పశువుల ఎరువు గానీ, కంపోస్ట్ గానీ, చెరువు మట్టి గాని వెదజల్లడం వల్ల నేలకు తేమను నిలుపుకొనే శక్తి పెరుగుతుంది.

**నేల గుల్లబారడం:-**

వేసవిలో లోతుగా దుక్కి చేసినప్పుడు, ఆ తర్వాత తొలకరి వర్షాలకు కలి వేటర్తో దున్నినప్పుడు నేల బాగా గుల్ల బారు తుంది. పంట మొక్కల వేర్లు బాగా విస్తరించడానికి అనుకూలంగా ఉంటుంది. మేలు చేసే సూక్ష్మాతి సూక్ష్మ జీవులు గణనీ యంగా వృద్ధి చెందడంతో పాటు వానపాముల సంతతి కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

**పంట అవశేషాల సద్వినియోగం:-**

లోతు దుక్కి దున్నినప్పుడు పంట కోతల తర్వాత మిగిలిన పంట అవశేషాలు, కలుపు మొక్కలు, పంటల నుంచి రాలిపడిన ఆకులు వంటివి నేలలో కలిసి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దీంతో నేలలో సేంద్రియ శాతం, పోషక పదార్థాలు పెరిగే అవకాశం ఉంటుంది.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి సిఐటియు కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 20 న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె కరపత్రాలు, బుక్లెట్స్ గురువారం ఆవిష్కరించారు. జర ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ రంగా కార్మిక, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు  జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, యూనియన్ అధ్యక్షులు వాగు నాయక్, కార్యదర్శి నర్సయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను పెద్దపల్లి జిల్లా కేంద్రం జండా చౌరస్తా వద్ద సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కొమురయ్య, మల్లేష్, అంజయ్య, సాగర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణ శ్రీ గురువారం నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పలు సమస్యలు, అభివృద్ధి పనులు పరిశీలించారు. రామగుండం పట్టణ ప్రదాన రహదారి లో తరచుగా నీళ్ళు నిలిచిపోతున్న ఉపరితల కాలువను పరిశీలించారు. ఈ కాలువ స్థానంలో మాస్టర్ ప్లాన్ కు లోబడి కొత్త కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రక్కన నివాసితుల సౌకర్యార్థ%శీ% వేరుగా భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు.  రామగుండం లో నిరుపయోగంగా ఉన్న సీనియర్ సిటిజన్ హాల్ భవనం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేసి దాన్ని ఉపయోగంలోకి తీసుకురావల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం , మల్కాపూర్ లలో సీవరేజ్  ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అవసరానికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్, ఎఇ  మౌనిక, నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్  తదితరులు ఉన్నారు.

## చిటికెన సాహిత్య సేవకు మరో గుర్తింపు

### - అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డులో సాహితీవేత్త చిటికెన పేరు.

**సూర్య రాజన్న సిరిసిల్ల**




తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యుడు, ప్రముఖ సాహితీవేత్త డా. చిటికెన కిరణ్ కుమార్ పేరు మనం బుక్ ఆఫ్ రికార్డు లో నమోదు చేశారు. సాహితీ రంగంలో చిటికెన కిరణ్ కుమార్ చేస్తున్న సేవలను గుర్తించిన అంతర్జాతీయ సంస్థ ఆయన పేరును మనం బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేస్తూ గురువారం ప్రశంసా పత్రాన్ని ఆన్లైన్ ద్వారా పంపించారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన కిరణ్ కుమార్ సాహిత్య,సామాజిక, రాజకీయ అంశాలపై రాసిన అనేక రచనలు కథలు, కవితలు, విమర్శనాత్మక వ్యాసాలు వంద పైచిలుకు పత్రికలలో ప్రచురితమయ్యాయి. సామాజిక ఇతి వృత్తంతో కిరణ్ కుమార్ రచించిన "ఓ తండ్రి తీర్పు " లఘు చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డులు లభించాయి.  దక్షిణ కొరియా, జపాన్, శ్రీలంక దేశాలు నిర్వహించిన ప్రపంచ శాంతి శిఖరాగ్ర సదస్సుల వెబినార్లలో  కిరణ్ కుమార్ పాల్గొన్నారు. కిరణ్ కుమార్ పేరు మనం బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అవ్వడం పట్ల  రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం, మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి కవులు, రచయితలు కిరణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.



## పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి

### - రూ.43.30 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం.

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణాభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పట్టణంలో రూ. 43.30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ మైదానంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు రూ. 6.30 లక్షలు, స్ట్రీమ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణం కొరకు రూ. 10 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ. 14 లక్షలతో పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ ( కార్ల అడ్డ ) వద్ద పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, ట్యాంక్ బండ్ పై ( ఎల్లమ్మ, గుండమ్మ చెరువు ) రూ. 13 లక్షలతో నిర్మించే పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే విజయ రమణారావు  ప్రారంభించారు. పెద్దపల్లి ఐటిఐ మైదానంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ డ్రైనేజీ, ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్, దాని చుట్టూ విద్యుత్ దీపాలు, అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్దకు నిత్యం వచ్చి వెళ్లే ప్రజల అవసరాల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్లు, మినీ ట్యాంక్ బండ్ పై సాయంత్రం కాలక్షేపం కోసం, వాకింగ్ కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయిస్తున్న  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్దపల్లి పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఐటీఐ మైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన ఏటీసీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈ నెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి సంస్థలోని కాంట్రాక్టు కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొనాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 ఏరియాలో సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక విధానాల వ్యతిరేకంగా పనిచేస్తున్న క్రమంలో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తీసుకొస్తున్న సందర్భంగా దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఈ ప్రభుత్వాన్ని కి గుణపాఠం చెప్పే విధంగా ఈ సమ్మె ఉండాలని, వందల సంవత్సరాల క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధానాలను తీపి కొట్టాలని, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానం తీసుకురావడానికి ముక్తకంఠంతో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలని, ఆ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. మన ఐక్యతను తెలిసే విధంగా ఈ సమ్మె ఉండాలని కార్మిక వర్గానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు  ఎస్.రమేష్, పి.రాజేశం, కొమురయ్య, రాజశేఖర్, రేణుక, ఈ.లక్ష్మి, సావిత్రి, విజయ, తిరుమల, భాగ్యలక్ష్మి, రాధా, విజయలక్ష్మి, హారిక, సౌజన్య, శ్యామల, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎదిలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో కలిసి వారిని అదుపులో తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి1,28,780 రూపాయల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. రామకృష్ణాపూర్ కు చెందిన మారేపల్లి సతీష్ కుమార్, మంచిర్యాలకు చెందిన పుప్పాల రవి, కిలా వరంగల్ శంభునిపేటకు చెందిన ఎండి జావిథ్, రాపాని శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా తాండూరు కి చెందిన గాజు గంగాధర్, పెద్ద పెల్లికి చెందిన పిడుగు రమేష్ ఈ ఆరుగురు పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్లుఎస్ ఐ తెలిపారు.

# 100 కంపెనీలు, 3 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

## -మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 18న గోదావరి ఖని పట్టణంలో జరగబోయే మెగా జాబ్ మేళాలో 100 కంపెనీలకు చెందిన ముఖ్యమైన ప్రతినిధులు పాల్గొని దాదాపు 3000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఆదివారం మెగా ఉద్యోగ మేళాను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో ప్రత్యేకంగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరగనున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా గోదావరిఖని పట్టణంలో ప్రారంభించుకోవడం జరిగిందని, యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లమా, ఐటీఐ తదితర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులని, తమ బయోడేటా, అర్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలతో తప్పనిసరిగా మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు. మరింత సమాచారం కోసం హెల్ప్ లైన్ నంబర్లు 9491144252, 9948377353 ను సంప్రదించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్, ఆర్జీ-2 జనరల్ మేనేజర్ వెంకటయ్య, డీజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- కలవేనా శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల కురిసిన అకాల వర్షాల వాళ్ళ పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వెంటనే ఐకేపీ సెంటర్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అరుగాలం కష్టపడి పండించిన ధాన్యం చేతికిరాక అకాల వర్షాలవల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.రైతే దేశానికి వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదు అంటున్న అధికార పార్టీలు రైతుల విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి సునీల్, కోడం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఆయిల్ ఫామ్ లక్ష్యాలపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని, 750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, ఆ రైతుల పోలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ శేషు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ మహిళల కాళ్లు కడిగించి తెలంగాణ ఇజ్జత్ తీసిన రేవంత్ రెడ్డి

**- బిజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విదేశీ మహిళల కాళ్లు కడిగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఇజ్జత్ను తీసారని బీజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ దేశాల నుంచి వచ్చిన మహిళలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తే తప్పులేదు కానీ, విదేశీ స్త్రీలకు తెలంగాణ స్త్రీల చేత పాదాలు కడిగించడం తెలంగాణ తల్లిని అవమానపరిచినట్లేనని, తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారుడుతనానికి నిదర్శనమని, ఈ కార్యక్రమం నిర్వహించిన ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని, తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణను విదేశీ మహిళల ముందు మన మహిళలను తక్కువ చేయడం, గతంలో నిజాం నవాబులను బుద్ధి చెప్పిన చరిత్ర తెలంగాణ అమ్మాయిలకు ఉందని, ఝాన్సీ భాయ్, రాణి రుద్రమదేవి, చాకలి ఐలమ్మ లాంటి ఎందరో వీర మహిళలను అందించిన తెలంగాణ ఈరోజు కన్నీరు కారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎవరైతే బాధ్యత వహించారో వారందరూ రాజీనామా చేసి, తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ తరపున బీజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## బ్లాస్టింగ్లో నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం

**- ఏసిపితో కలిసి జీఎం హామీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని నాగేపల్లి గ్రామంలో గురువారం ఓసీపీ-2 బ్లాస్టింగ్తో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు హామీ ఇచ్చారు. నాగేపల్లి ప్రధాన రహదారిపై సింగరేణికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేసిన రాస్తారోకో వద్దకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావులు చేరుకున్నారు.బాధితులతో నేరుగా మాట్లాడారు.అనుకోకుండా, అనుకోని రీతిలో బ్లాస్టింగ్ జరిగిందని అన్నారు.ఈ బ్లాస్టింగ్తో జరిగిన నష్టాన్ని, తీర్చుతామని, నష్టపరిహారం వారం రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు రాస్తారోకో విరమించారు. తదనంతరం జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ అధికారులు సర్వే నిర్వహించారు. ఈయన వెంట మంథని సిఐ బి.రాజు, ఎస్.ఐ పెట్టం.చంద్రకుమార్, ఎస్టోటు జీఎం బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ, పర్సనల్ డిజిఎం బి.సుదర్శనం ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి రూ.10564/-నగదును దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక ముందు ఏ కార్యక్రమాలు చేసినా ఆ గ్రామ ఎంపీటీసీగా, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ గా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, ఉప సర్పంచ్ పిల్లి రాజు, మాజీ వార్డ్ మెంబర్ పిట్టల తిరుపతి, దేవునూరి చంద్రమౌళి, ఈర్ల రాయలింగు, చొప్పరి సదయ్య, పిట్టల బాలకృష్ణ, రాచకొండ శ్యామ్ మరియు కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దుకై పోరాడుదాం

**- మే 20 జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రచారంలో భాగంగా ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని ఓసీపీ-3 కృషి భవన్ వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్కు హెచ్ ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ అధ్యక్షత వహించగా ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు దావు రమేష్,టిఎస్ యుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమార్, ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాములు, టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు పణంగా పెట్టి శ్రామికవర్గ శ్రమ శక్తిని కారు చౌకగా దోచుకోవడానికి, మరిన్ని అదనపు లాభాలను పోగేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి సిద్ధమైందన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థల పరిశ్రమలకు స్వేచ్ఛ వ్యాపారానికి, మరిన్ని లాభాలు పొందడానికి వాటి ఆస్తులు,సంపద రక్షణకై కార్మిక సమ్మెలు సంఘాలు లేని కట్టు బానిసలుగా పనిచేసే శ్రమజీవులు కార్పొరేట్ రంగానికి రావాలని, కనుక కార్పొరేట్ సంస్థల ప్రతినిధిగా ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం 29 రకాల చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చిందని తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఈ కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించుటకు, కార్మిక హక్కులను కాపాడుకొనుటకు, పరిశ్రమల రక్షణకై దేశవ్యాప్త దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, బి.సంతోష్, ఐ.రాజేశం, ఎస్.ప్రసాద్, బీరయ్య, దుర్గం పోచయ్య, సదానందం, ఎస్.రవీందర్, రాజన్న, మహేందర్, కాంపల్లి మల్లేశం, రాజబాబు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**

అనుమతి లేని పాఠశాల లు మీద చర్యలు తీసుకో వాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు.రవి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతి లేని పాఠ శాలల మీద చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో కొన్ని ప్రైవేట్ కార్పొ రేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున వాటిపై జిల్లా విద్యాధికారి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

## ఘనంగా దుర్వేషావలి ఉర్సు ఉత్సవాలు

**- తండోపతండాలుగా తరలి వచ్చిన భక్తులు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

సింగారం గ్రామంలోని దుర్వేషావలి దర్గా రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతిపెద్ద దర్గాగా పేరుగాంచింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవా లు ఘనంగా జరిగాయి. గురువారం సాయంత్రం వేళ సందల్ షరీఫ్ (గంధ లేపనం) ఉత్సవం కన్నుల పండుగా జరిగింది. ఎల్లారెడ్డిపేటలోని ఉర్సు నిర్వాహకులు షేక్ అజీజ్ ఇంటి నుంచి సందల్ షరీఫ్ (గంధ లేపనం) ఉత్సవం ప్రారంభం కావ డంతో మేళ తాళాల మధ్య గుర్రాలతో విన్యాసం, భక్తుల నృత్యలతో సందల్ను సింగారం దుర్వేషావలి దర్గా వరకు ఊరేగింపు చేశారు.

### రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో

# రూ.58.43 కోట్లతో అభివృద్ధి పనులు

- నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- రూ.45 కోట్లతో నూతన సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం
- నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య- గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఏడాది కాలంలో రూ.58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.9 కోట్ల 64 లక్షలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద రూ.84 లక్షలు, 14వ ఆర్థిక సంఘం క్రింద రూ.50 లక్షలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద రూ.45 కోట్లు, ప్రత్యేక అభివృద్ధి కింద రూ.కోటి 84 లక్షలు, వరద సహాయ నిధుల కింద రూ.65 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించడంతోపాటు, త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి రూ.80 లక్షలతో 8 ట్రాక్టర్లు, రూ.65 లక్షల 50 వేలతో 8 ట్రాలీలు, రూ.47 లక్షలతో 5 ట్రాక్టర్ లు విత్ ట్రాలీలను, రూ.76 లక్షలతో 2 జేసిబీలను మెరుగ్గా



పారిశుధ్యం నిర్వహించేం దుకు కొను గోలు చేసినట్లు పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం రూ.4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని, రూ.83 లక్షలతో డ్రై రిసోర్స్ కేంద్రం, ఫైవింక్లయిన్ కాలనీ వద్ద రూ.కోటి 43 లక్షలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపా రు. రూ.4 కోట్లు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం వంటి పనులు పూర్తి చేశామని, రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి రూ.20 లక్షలతో స్ట్రీట్ లైట్స్, రూ.25 లక్షలతో 400 ఎల్ఈడి లైట్స్, రూ.36 లక్షలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.డి.సి) ద్వారా రూ.45 కోట్లు ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్‌లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.కోటి 80 లక్షలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి రూ.65 లక్షలు ఖర్చు చేసి మ్యాన్ హోల్స్ మరమ్మతు పనులు పూర్తి చేశామని, గత సంవత్సర కాలంలో ప్రభుత్వం రూ.58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని చెప్పారు. ఇంకా పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ప్రజలు తమకు సహకరించాలని ప్రత్యేక అధికారి శ్రీహర్ష కోరారు.

## కంచర్ల గ్రామంలో మెడికల్ క్యాంప్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సారియా అంజుమ్ అధ్వర్యంలో మెడికల్ క్యాంప్పు ఏర్పాటుచేశారు. క్యాంపులో 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దంత, చర్మ, ఇతర సమస్యలు ఉన్న 26 మందికి రక్త పరీక్షలు నిర్వహించి సిహెచ్సి సెంటర్ ఎల్లారెడ్డి పేటకు పంపించామని డాక్టర్ సారియా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిర, ఎం ఎల్ హెచ్ పి చైతన్య,హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎంలు రూతమ్మ, ఆశా వర్కర్‌లు రజిత, రాణి వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఆక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**- పి.ఎస్.ఐ అనిల్ కుమార్**

**సూర్య బోయినపల్లి**

పెట్రోలింగ్ డ్యూటీలో భాగంగా కోరం గ్రామ శివారులో కొండపోచమ్మ శివారు ప్రాంతంలో ట్రాక్టర్ ట్రాలీతో అక్రమంగా ఇసుకను ఎలాంటి పర్మిషన్ లేకుండా వేములవాడ మూల వాగు నుండి కోరం గ్రామానికి రవాణా చేస్తుండగా కోరం గ్రామ శివారులోని కొండపోచమ్మ శివారులో పట్టుకొని అట్టి ట్రాక్టర్ ను ట్రాక్టర్ డ్రైవర్ మొగిలి వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ట్రాక్టర్ డ్రైవర్‌పై, ట్రాక్టర్ ఓనర్ పై కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్ పంపించనైనది ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రొబేషన్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## పంచాయతీ పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి చేయూత

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని నారాయణ పూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహించిన కళ్లేపెల్లి శంకర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ పలువురి దాతల వద్ద సేకరించిన విరాళాలు 16 వేల రూపాయలను నగదును గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ కు ఆత్మీయ సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్‌ను మండల ముది రాజ్ సంఘ అధ్యక్షుడు చాత్ర బోయిన లక్ష్మణ్, కమిటీ సభ్యులు, నాగంపేట ముదిరాజు సంఘ సభ్యులు మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో గురువారం ఘనంగా శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ పిట్ల బాబు రమేష్, దేవదాసు, ఆనందం, దేవేంధర్,సంజీవ్,వెంకటయ్య,నర్సయ్య,స్వామి,నర్సయ్య, బాలయ్య, శ్రీనివాస్, నాగంపేట సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిలో ముందస్తు క్షయ నిర్ధారణ పరీక్షలు

**సూర్య బోయినపల్లి**




బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ ఆర్ కార్తీక్ ఆధ్వర్యంలో క్షయ వ్యాది గ్రస్తుల కుటుంబ సభ్యులకు ముందస్తు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు క్షేయ వ్యాధిగ్రస్తులతో సహజీవనం చేస్తారు. కాబట్టి వారికి ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగ పడుతుందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ముందస్తుగానే క్షయవ్యాధి నివారణ జరుగుతుందని పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా మూడు నెలల పాటు టీబి ప్రివెంటివ్ థెరపీ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు టీవీ వ్యాధిగ్రస్తులతో ఉన్నవాళ్లు రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం,రాత్రులలో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ పరీక్ష చేయించుకొని క్షయ వ్యాధి నుంచి విముక్తి కావచ్చుననీ మండల వైద్యాధికారి కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అజీజ్,టీబి పర్యవేక్షకులు సూపర్వైజర్ శశి కుమార్,హేమలత, అశోక్,గంగాధర్,ఆశ కార్యకర్తలు మంజుల, హిమబిందు, లత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ వాడకం దారులకు నాణ్యమైన సేవలు

**- పివి మదన్ మోహన్ రావు**

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ప్రాంతంలోని గ్యాస్ వినియోగదారులకు అంబుజా గ్యాస్ ఏజెన్సీ ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు తెలంగాణ గ్యాస్ డీలర్ల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, అంబుజా గ్యాస్, మేనేజింగ్ పార్ట్నర్ పివి మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో గల అంబుజా గ్యాస్ ఏజెన్సీలో 36వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 లో ప్రారంభమై ఈ ప్రాంత గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన, నమ్మకమైన సేవలను అందిస్తూ మంచి పేరు సాధించిందని అన్నారు. తమ సంస్థ కేవలం వ్యాపారం కోసమే కాకుండా వినియోగదారుల భద్రత పై దృష్టిపెట్టిందన్నారు. వారికి అన్ని రకాల సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ వారి నమ్మకాన్ని పొందిందని అన్నారు. సిలిండర్ కోసం 8454955555 ను ఉపయోగించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో పనిచేసే సిబ్బంది, ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కరాటే రమేష్, సుధాకర్ రెడ్డి, పవన్, శరత్, భరత్, భరత్ రెడ్డి, సరిత, కనుకయ్య, భాస్కర్, సురేశ్, ప్రభు, దామోదర్, ప్రశాంత్, కుమార్, సాగర్, నర్సయ్య, రాంబాబు, శ్రీనివాస్, రాజు, హరీష్, కమలాకర్, అనిల్, సురేశ్, ప్రేమ్, చిన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**- ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, హుజురాబాద్**



నిబంధనల ప్రకారం మైనర్లు వాహనాలను నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. గురువారం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్‌లో 32, జమ్మికుంటలో 19, వీణవంకలో 13, సైదాపూర్‌లో 3, కేశపట్నంలో 5, ఇల్లంతకుంటలో 10 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకున్నారు. మైనర్‌లు డ్రైవింగ్ చేసిన వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల వారికి, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే బాధ్యులు తల్లిదండ్రులు అవుతారని హెచ్చరించారు. డివిజన్ లో ఎప్పటికి ఈ విషయంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు టి.కరుణాకర్, వి.రవి, కిషోర్, పులి వెంకట్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్లు యూనస్ అహ్మద్ అలీ, తిరుపతి, శేఖర్ రెడ్డి, రవి, రాజ్ కుమార్, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## అతి వేగంతో ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

**- ఒరిస్సా యువకుడు మృతి**

**- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**సూర్య రామడుగు**

కరీంనగర్ బస్ స్టాండ్ నుండి రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు బజాజ్ డిస్కవరీ మోటార్ సైకిల్‌పై ఒరిస్సాకు చెందిన పిలియన్ రైడర్ సుశాంత్ కుమార్ ప్రశాంత్ బిహారి ముగ్గురు కలిసి గురువారం తెల్లవారు జామున వస్తున్నారు. ఈ క్రమంలో చిప్పకుర్తి గ్రామం ఎస్సీ కాలనీకి వచ్చే సరికి వాహనం అదుపుతప్పి ఎడమవైపు ఉన్న సిమెంట్ కుర్చీకి బలంగా ఢీకొట్టింది. దీంతో వెంటనే పిలియన్ రైడర్ అక్కడికక్కడే మృతి చెందారు. బైకుపై మరో ఇద్దరు ప్రయాణిస్తున్న వీరికి తీవ్ర గాయాల పాలయ్యారు. వీరిని వెంటనే జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు. హొటల్లో వంట కార్మికులుగా పనిచేస్తున్నారు.మృతుడు సోదరుడు ప్రశాంత్ బిహారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు శిక్షణ ఎస్ఐ సతీష్ తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- ఏఈ రమేష్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వీర్నపల్లి, కంచర్ల,అడవి పదిర గ్రామంలో 11 కెవి లైన్ చెట్లు కొమ్మలు కార్యక్రమం ఉన్నందున శుక్రవారం కరెంటు ఉండదని. ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పరమత్తులో కారణంగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.